# <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.11-04-2018 బుధవారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, విజయవాడ, తేది: 31-03-2018.

సె క్ర ట రీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/1 - ది.13-12-2017 బుధవారం నాడు జరిగిన సాధారణ మరియు ది.02-02-2018 శుక్రవారము నాడు జరిగిన ప్రత్యేక (బడ్జెట్) సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/2 - విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/3 - దరఖాస్తుదారులు 1) శ్రీ నల్లూరు వెంకట కృష్ణారావు, 2) శ్రీమతి పద్మశ్రీ గద్దె, 3) శ్రీమతి హిమబిందు దామచర్ల, 4) శ్రీమతి సత్యవతి తూమాటి తమ దరఖాస్తులో విజయవాడ నగరపాలక సంస్థచే ప్రతిపాదించబడిన గుణదలలోని (ఆర్.ఎస్. నెం.382/1, 382/2 & 462/5) భారతీనగర్ ప్రధాన రోడ్డు ప్రస్తుతము వున్న 60'-00" రోడ్డును మా స్థలమునకు ఉత్తరం వైపున గల 40'-00" అడుగుల రోడ్డును కలుపుతూ 60'-00" అడుగుల రోడ్డు వేయుట ప్రస్తుతము అవసరము లేదని దరఖాస్తుదారులు కోరియున్నారు.

అందుపై నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగము సిబ్బందిచే తనిఖీ చేయబడి సదరు రోడ్డుకు రెండు సమాంతర రోడ్లు 60'-00" వెడల్పుగా ఉత్తరం వైపు 250 మీటర్ల పొడవున మరియు రెండవ రోడ్డు దక్షిణం వైపున 60'-00" వెడల్పు గల రోడ్డుగా 100 మీటర్ల పొడవున రోడ్డు వెడల్పు చేయుట జరిగినదనియు, కాని మిగిలిన రోడ్డు భాగములో దరఖాస్తుదారులైన 4 గురు స్థల యజమానులు కలరనియు దరఖాస్తుదారులు సదరు రోడ్డును వేయుట అవసరము లేదనియు, వారి స్థలములకు మరొక వైపు 40'-00" అడుగుల మాస్టరు ప్లాను రోడ్డు వున్నదనియు తెలియజేసియున్నారు.

కావున, సదరు దరఖాస్తుదారుల స్థలముల నుండి వెళ్ళు 60'-00" మాస్టరు ప్లాను రోడ్డును తొలగించవలసినదిగా దరఖాస్తుదారులు కోరియున్నందున సదరు ప్రతిపాదనను కమీషనరు, సి.ఆర్.డి.ఏ., వారికి తదుపరి చర్యల నిమిత్తమై పంపడమైనది. అందుపై కమీషనరు, సి.ఆర్.డి.ఏ., వారు ఒక లేఖను విజయవాడ నగరపాలక సంస్థ వారికి నెం.CRDA-11025/5/2016-AD-9-APCRDA, Dt.25-05-2016 ద్వారా సి.ఆర్.డి.ఏ., వారికి గవర్నమెంటు ద్వారా జి.ఓ. ఎం.ఎస్. నెం.95 ఎం.ఏ., & యు.డి. ది.23-04-2016లో భూ వినియోగ మార్పిడి చేయు అధికారము, ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎ.పి. సి.ఆర్.డి.ఏ., వారికి బదలాయించడమైనదని తెలియజేయుచూ దానికి సంబంధించిన వివరములను నిర్దేశించిన నమూనాలలో మరియు సంబంధిత డిపార్టుమెంట్ వారు జారీ చేయబడిన సర్టిఫికెట్లను మరియు విజయవాడ నగరపాలక సంస్థ వారి కౌన్సిల్ వారి తీర్మానమును జతపరచి పంపవలసినదిగా తెలియజేసియున్నారు.

కావున, సదరు దరఖాస్తుదారుల స్థలముల నుండి వెళ్ళు 60'-00" మాస్టరు ప్లాను రోడ్డును తొలగింపు అంశముపై తదుపరి చర్యల నిమిత్తమై కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G2-158592/2014)

4/4 - విజయవాడ నగరములో అజిత్‌సింగ్‌నగర్, కె.ఎల్.రావు నగర్ మరియు వడ్డెర కాలనీలలో విజయవాడ నగరపాలక సంస్థచే కేటాయించబడిన రిజిస్ట్రేషన్ నకు చదరపు గజమునకు రూ.5/- (కేటాయింపుదారునికి) రేటు నుండి రూ.100/-లుగా, కొనుగోలుదారు రేటును రూ.10/-ల నుండి రూ.200/-లుగా పెంపుదల చేయుచూ కౌన్సిల్ తీర్మానము నెంబరు 9/163, తేది.28-03-2013న తీర్మానించి యున్నారు. సదరు తీర్మానము అమలు నిమిత్తము ఉత్తర్వుల కొరకు ప్రభుత్వం వారికి పంపడమైనది. కానీ ఇప్పటివరకు ప్రభుత్వం వారి నుండి ఎటువంటి ఉత్తర్వులు వచ్చి యుండలేదు.

గౌరవ డిప్యూటీ మేయరు శ్రీ గోగుల వెంకట రమణారావు గారు మరియు 59వ డివిజను కార్పోరేటరు శ్రీమతి అవుతు శ్రీశైలజ గార్లు అజిత్‌సింగ్‌నగర్, ఎల్.బి.ఎస్.నగర్, పటేల్‌నగర్, సుందరయ్యనగర్, రాజీవ్‌నగర్, ప్రకాష్‌నగర్, ప్రజాశక్తినగర్, శాంతినగర్, రాధానగర్, కుందావారి కండ్రిక, ఎన్.ఎస్.సి.బోసు నగర్, ఊర్మిళా సుబ్బారావు నగర్‌లలో విజయవాడ నగరపాలక సంస్థ వారిచే కేటాయించబడిన ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా ప్రతిపాదించగా కౌన్సిల్‌వారు వారి తీర్మానము నెంబర్లు: 172 & 187, ది.15-09-2017 నందు సదరు ప్రతిపాదనలను ఆమోదిస్తూ తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించియున్నారు.

కౌన్సిల్ తీర్మానము నెం.9/163, ది.28-03-2013 అమలుకు ప్రభుత్వం వారి నుండి ఉత్తర్వులు రానందున మరియు సదరు తీర్మానం నాలుగున్నర సంవత్సరములు గడిచిపోయినది.

ప్రస్తుత పరిస్థితులను పరిగణనలోనికి తీసుకొని ప్లాట్లు రిజిస్ట్రేషన్‌కు లబ్దిదారుల సంక్షేమమును మరియు కార్పోరేషన్ యొక్క ఆర్థిక పరిస్థితిని దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం వారి ప్రస్తుత మార్కెట్ విలువపై చ.గ.నకు కేటాయింపుదారు (ఎలాటీ) నుండి 5% అనగా షుమారు రూ.500/-లు మరియు కొనుగోలుదారుల (నాన్-ఎలాటీ) నుండి 10% అనగా రూ.1000/-లు వసూలు చేయుటకు మరియు రిజిస్ట్రేషన్ ప్రక్రియను వెంటనే ప్రభుత్వం వారి అనుమతికి లోబడి ప్రారంభించుటకు అనుమతి కోరుతూ కౌన్సిల్ వారి ముందు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G9-61771/2006)

5/5 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల భవానీపురం నందు గల రెవెన్యూ వార్డు నెం.12, ఎన్.టి.ఎస్. నెం.4 మరియు బ్లాకు నెం.1 లో గల ఓపెన్ స్పేస్ ఎకర 4.2178 చ.అ. స్థలములో లారీ స్టాండు గల స్థలము ప్రస్తుతము మాస్టర్ ప్లాను ప్రకారం ట్రాన్స్‌పోర్టు మరియు కమ్యూనికేషన్‌గా వున్నది. సదరు స్థలము విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములో కలదు. ఆ స్థలము నందు షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణము చేయుటకు సదరు స్థలము భూ వినియోగ మార్పిడి చేయవలసి వున్నది.

కావున భవానీపురం లోని ఎకర 4.2178 చ.అ. ఖాళీ స్థలములో (PPP) Public Private Partnership పద్ధతిలో షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణము కొరకు భూ వినియోగ మార్పిడికి ఎ.పి. సి.ఆర్.డి.ఏ కు ప్రతిపాదనను పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయము కొరకు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G1-146324/2017)

6/6 - విజయవాడ నగరపాలక సంస్థకు G.O.Ms.No.322 MA, dt.14-06-1994 ద్వారా 3 సర్కిల్స్‌లో 3 అసిస్టెంట్ కమీషనర్ పోస్టులు మంజూరు చేయుట జరిగినది.

ప్రస్తుతము, నగరపాలక సంస్థ నందు మంజూరైన 3 అసిస్టెంట్ కమీషనర్ పోస్టులలో ఒకటి ది.31-12-2017 నాటికి, మరొకటి ది.30-04-2018 నాటికి పదవీ విరమణ కారణముగా 2 ఖాళీలు ఏర్పడును. భవిష్యత్తు సమీప కాలములో నగరపాలక సంస్థ గ్రేటర్ స్థాయి పొందే అవకాశము ఉన్నందున మరియొక 3 లేదా 4 అసిస్టెంట్ కమీషనర్ పోస్టుల ఆవశ్యకత వుండే అవకాశము ఉన్నది.

సదరు పోస్టులను ఫీడర్ కేటగిరి అయిన మేనేజరు, రెవిన్యూ ఆఫీసరు, అకౌంటెంటు, అడిషనల్ అకౌంటెంటు మరియు సూపరింటెండెంట్లుగా పని చేయుచున్న వారి నుండి భర్తీ చేయవలసి ఉన్నది. సదరు పోస్టులు 35,120 - 87,110 (RPS-2015) పే స్కేల్స్ నందు కలవు.

గౌరవ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషను, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు లేఖ Roc.No.8733/2015/A2-2, తేది.04-09-2015న గల జతపరచిన డ్రాఫ్ట్ సర్వీసు రూల్సు-2013ను అమలుచేసి దానిలో ఉన్న అర్హతల ప్రకారము ప్యానల్ తయారు చేయవలసినదిగా ఆదేశించియున్నారు.

సదరు నిబంధనల ప్రకారము, సదరు అసిస్టెంటు కమీషనరు పోస్టులు, మునిసిపల్ కమీషనరు గ్రేడ్-2 పోస్టులకు సమానమై ఉండి, కనీస విద్యార్హతగా ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుండి బాచిలర్ డిగ్రీ మరియు కనీసం 3 సంవత్సరములపాటు ఫీడర్ కేటగిరి అయిన సూపరింటెండెంటు కేటగిరీ నందు పనిచేసి ఉండవలయును. సదరు పోస్టులు సూపరింటెండెంటు పోస్టు కంటే పై క్యాడర్ అయినందున కౌన్సిలు వారి ఆమోదం అయిన తర్వాత ప్రభుత్వం వారిచే నియామకం చేయవలసి ఉన్నది.

సదరు ప్రమోషన్ పోస్టులు అయిన అసిస్టెంటు కమీషనరు క్యాడర్ సంఖ్య మూడు (3) మాత్రమే ఉన్నందున SC, ST ఆడిక్వసి ప్రశ్న సమస్య ఉత్పన్నము కాదు.

కనుక, పై నిబంధన మేరకు సదరు పోస్టులకు ఫీడరు కేటగిరి అయిన మేనేజరు, రెవిన్యూ ఆఫీసరు, ఆకౌంటెంటు, అడిషనల్ అకౌంటెంటు మరియు సూపరింటెండెంట్లుగా పనిచేయుచున్న వారి నుండి 3 సంవత్సరములు నిండి, గ్రాడ్యుయేషను విద్యార్హత కలిగిన ఈ క్రింది 8 మందితో కూడిన ప్యానల్‌ను తయారు చేయడమైనది.

| S. No. | Name of the Employee | Present Desi-gnation | Date of appoint-ment in the category | Date of Birth | Date of Appointment as Superin-tendent | Social Status | Educational Qualification | Whether Account Test passed | Whether Discipli-nary Cases pending | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | Smt. A.Naga Kumari | Manager | 21-09-2016 AN | 01-05-1961 | 14-07-1997 | OC | B.A. | Passed | No | - |
| 2 | Smt. I.Vijaya Lakshmi | Revenue Officer | 21-09-2016 AN | 25-12-1961 | 21-08-2009 | BC-D | B.A. | Passed | No | - |
| 3 | Smt. P.Kalyani | Supdt. | - | 21-04-1961 | 27-08-2014 AN | OC | BA | Passed | Charges Pending | - |
| 4 | Sri C.Venkateswara Rao | Supdt. | - | 23-03-1962 | 30-08-2014 | BC-B | B.Sc., M.A., L.L.B., L.L.M. | Passed Also passed Account Test for Sub-ordinate Officers Part-I & II | No | - |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 5 | Sri D.Venkateswara Rao | Supdt. | - | 14-03-1963 | 30-08-2014 | OC | B.Com | Passed | No | - |
| 6 | Sri B.Srinivasa Rao | Supdt. | - | 15-04-1965 | 30-08-2014 | BC-D | M.A. | Passed | No | - |
| 7 | Sri G.Anjaneyulu | Supdt. | - | 15-06-1959 | 28-08-2014 A.N | SC | B.A., L.L.B. | Passed | Charges Pending | - |
| 8 | Smt. S.Vijaya Lakshmi | Supdt. | - | 15-11-1958 | 31-12-2010 | SC | M.A. | Passed | No | Promoted as Supdt. to fulfill the adequacy of SC(W) represen-tation. |

కావున, భవిష్యత్తులో ఏర్పడబోయే అసిస్టెంటు కమీషనరు పోస్టులను కౌన్సిలు వారి ఆమోదముతో ప్రభుత్వం వారిని భర్తీ చేయవలసినదిగా కోరుచున్న ఆఫీసు సూచనను కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.C1-5788/93, E.No.16507)

7/7 - విజయవాడ నగరపాలక సంస్థ నందు గల పద్మావతి ఘాట్ నందు ఫుడ్ కోర్టు నిర్మాణము, నిర్వహణ చేయుటకు మరియు వినోదభరితమైన కార్యక్రమములు అనగా పడవ షికారు, పిల్లల ఆట స్థలము, కాలి నడక దారి, ల్యాండ్ స్కేపింగ్, LED తెర ఏర్పాటు చేయుటకుగాను ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారము EOI పిలవడం జరిగినది.

ఈ పని యొక్క పరిధి ఈ క్రింది విధముగా ఉన్నవి:

1) ఆపరేటరు ఫుడ్ కోర్టు నిర్మాణము, నిర్వహణ, మార్కెటింగ్ మరియు మానేజ్ చేయుట మరియు పడవ షికారు, పిల్లల ఆట స్థలము, నది వెంబడి కాలినడక దారి, ల్యాండ్ స్కేపింగ్, LED తెర ఏర్పాటు చేయుట.
2) అగ్రిమెంటు కాలపరిమితి 5 ఏళ్ళు పూర్తి అయిన పిదప మొత్తము ప్రాజెక్టు క్రింద చేపట్టిన కట్టడములు, పరికరములు వగైరా విజయవాడ నగరపాలక సంస్థకు అప్పగించుట మరియు ఆపరేటర్ కోరితే మరో 2 సంవత్సరములు అగ్రిమెంటు కాలపరిమితిని అతని సేవలు సంతృప్తికరముగా ఉన్న యెడల కౌన్సిల్ వారి అనుమతితో పొడిగించబడును.
3) ఈ పనిని ఆపరేటర్ కార్పోరేషన్ నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి చేయవలెను.
4) ఈ పనిని పూర్తి చేయు విధానములో అవసరమును బట్టి థర్డ్ పార్టీ అగ్రిమెంటు చేసుకొనవచ్చును. కానీ ఈ ప్రాజెక్టు మీద ఎటువంటి ఋణములు తీసుకొనుట మరియు లావాదేవీలు జరుపుటకు ఎటువంటి హక్కు మరియు అధికారములు ఆపరేటర్‌కు ఉండవు.
5) ఈ ప్రాజెక్టు నిర్వహణ కొరకు అవసరమైన అన్ని అనుమతులు క్లియరెన్స్‌లు తెచ్చుకొనుట ఆపరేటర్ బాధ్యతయే అగును.
6) పడవ షికారు - కాలితో నడపబడు, మోటర్‌తో నడపబడు పడవలు ఏర్పాటు చేయుట మరియు ఆ ప్రాంతమును నీటి మొక్కలతో మరియు అలంకారపూరితమైన చేపలతో (అవసరమును బట్టి) ఏర్పాటు చేసి నిర్వహణ చేయవలెను.
7) సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించుటకు అవసరమగు 8.00 మీ. x 12.00 మీ. కొలతలు గల రంగ స్థలము (స్టేజి) ఏర్పాటు చేయవలెను.

8) కేటాయించిన స్థలము మొత్తము 3 షిఫ్ట్‌లలో శుభ్రము చేయుట, విరిగిన కట్టడములు, టైల్స్ మొదలైనవి ఆపరేటర్ స్వంత ఖర్చుతో పున:నిర్మించుట.

9) పురుషులకు 10 యూనిట్స్ మరియు స్త్రీలకు 10 యూనిట్స్ టాయిలెట్స్ నిర్మాణము మరియు రోజువారీ శుభ్రత నిర్వహణ ఆపరేటరు బాధ్యత.

10) ప్రతీ శని, ఆదివారముల యందు మరియు ముఖ్యమైన పండుగ దినములలో సాంస్కృతిక కార్యక్రమములు మరియు బాణాసంచా ప్రదర్శన ఏర్పాటు చేయుట.

11) ఆపరేటర్ ఈ క్రింద పేర్కొన్న బ్రాండ్‌లలో కనిష్టముగా 10 బ్రాండ్స్‌ను ఫుడ్ కోర్టు నందు ఏర్పాటు చేయవలెను.

a) Subway
b) KFC
c) Pizzahut
d) Dominos
e) Ibaco
f) Barbeque nation
g) CCD
h) Barista
i) MC Donalds
j) Chutneys
k) Tabala
l) Chicking

12) ఈ క్రింద పేర్కొన్న ఆకర్షణభరితమైన వాటిని కూడా ఆపరేటర్ ఏర్పాటు చేయవలెను.

a) గోరింటాకు పెట్టుట
b) గిఫ్ట్స్ అండ్ టాయ్స్
c) పాప్ కార్న్ మరియు ఐస్ క్రీము విక్రయము
d) టాటూ స్టాల్ మరియు ఇతర అవసరమైన స్టాల్స్ నిర్మాణము

13) పర్యాటకులు కూర్చొనడానికి రాతి లేక చెక్క బెంచీలు అవసరమైన (క్యాటరింగు) చోట ఏర్పాటు చేయవలెను.

14) సమూహాము చేరిన చోట అలంకరణ దీపాలు / పోల్సు ఏర్పాటు చేయవలెను.

15) అవసరమైన చోట నీటి ఫౌంటెన్స్ ఏర్పాటు చేయవలెను.

16) పిల్లలు ఆడుకొను స్థలములను వేర్వేరుగా రుసుముతో కూడిన మరియు రుసుము లేకుండా ఏర్పాటు చేయవలెను.

17) కాలి నడక దారిని అందమైన పచ్చిక పూల మొక్కలతో అలంకరించుట.

EOI లో పేర్కొనబడిన తేదీల ప్రకారం, ఆఖరు తేది అయిన 11-12-2017న బిడ్స్ స్వీకరించి, వాటిని విశ్లేషణ చేయడం జరిగినది.

ఈ క్రింది పేర్కొన్న వారు EOI లో పాల్గొనినారు :
1) M/s. Glory Advertising Corporation, Vijayawada
2) M/s. Jaan Entertainment Pvt. Limited, Vijayawada

పైన పేర్కొన్న ఇద్దరిలో M/s. Jaan Entertainment Pvt. Limited, విజయవాడ వారు ముందు అర్హత నందు మరియు సాంకేతిక అర్హత అంశములలో అర్హత పొందియున్నారు. అందున వారి యొక్క price బిడ్‌ను ది.16-12-2017న తెరవడం జరిగినది. ఇందులో M/s. Jaan Entertainment Pvt. Limited, Vijayawada వారు వార్షిక concession రుసుము క్రింద రూ.24,00,000/-లు (అనగా ప్రతి సంవత్సరము, మూడు సంవత్సరముల కాలము) ను విజయవాడ నగరపాలక సంస్థకు చెల్లించుటకు అంగీకరించినారు. 3 సంవత్సరముల తర్వాత మిగిలిన కాలమునకు ప్రతి సంవత్సరము వార్షిక రుసుముపై 15% పెంచి చెల్లించబడును.

కావున, పైన పేర్కొన్న పనిని చేపట్టుటకు M/s. Jaan Entertainment Pvt. Limited, Vijayawada వారికి LoA ఇచ్చుటకుగాను ఆమోదం కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.CE-139812/2017)

8/8 - విజయవాడ నగరపాలక సంస్థ అజిత్‌సింగ్‌నగర్ నందు గల చెత్త నుండి ఎరువు మరియు విద్యుత్‌ను తయారు చేయు కర్మాగారములు కొన్ని సంవత్సరముల నుండి పని చేయకపోవడం వలన సదరు ఎక్సెల్ ప్లాంటు ప్రాంతము నందు షుమారు 2.50 లక్షల టన్నుల చెత్త వ్యర్థములు 3 మీ. నుండి 5 మీ. ల ఎత్తుకు పెద్ద పెద్ద గుట్టలుగా ఏర్పడి రమారమి 32 ఎకరముల విస్తీర్ణంలో వ్యాపించి వున్నవని అంచనా వేయుట జరిగినది. తదుపరి వ్యర్థముల నుండి వచ్చు మీథేన్ గ్యాస్ వలన తరచుగా సదరు ప్రాంతమంతా పొగ మరియు మంటలు వ్యాపించుట వలన చుట్టుప్రక్కల నివసించు ప్రాంత ప్రజలకు తీవ్ర అసౌకర్యములు మరియు అనారోగ్యములు కలుగుచున్నవి.

పైన పేర్కొన్న సమస్యను శాశ్వతముగా పరిష్కరించు భాగములో చర్యలు చేపట్టుటకుగాను గౌరవ కౌన్సిల్‌వారు ఎక్సెల్ ప్లాంటు నందు నిల్వ ఉన్న చెత్త వ్యర్థములను MSW రూల్స్ ప్రకారం తొలగించుటకు వేసిన అంచనా ప్రకారం అవసరమగు సొమ్ము రూ.14.00 కోట్లతో (12వ ఆర్థిక సంఘం వారిచే విడుదల చేయబడిన రూ.9.00 కోట్లు మరియు నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి గానీ లేదా ఇతర గ్రాంటుల నుండి గానీ రూ.5.00 కోట్లు) సదరు మొత్తము పనిని చేయుటకుగాను C.R. No.559, dt.21-02-2017 ప్రకారం ఆమోదం ఇచ్చియున్నారు.

తదుపరి ఎక్సెల్ ప్లాంటు నందు నిల్వ ఉన్న షుమారు 2.50 లక్షల వ్యర్థములను MSW-2016 రూల్స్ ప్రకారం తొలగించుటకు RFP (రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్) పద్ధతిపై ఆన్ లైన్ ద్వారా టెండరు పిలువగా M/s.Zigma Global Environ Solutions Pvt.Ltd., Erode వారు చెత్త వ్యర్థములను బయో మైనింగ్ పద్ధతి ద్వారా శాస్త్రీయముగా తొలగించుటకు మెట్రిక్ టన్నుకు రూ.842/-ల చొప్పున రేటును కోట్ చేసినారు. సదరు పనికి కోట్ చేసిన రేటు ప్రకారం అంచనా విలువ అన్ని టాక్సులతో కలిపి రూ.24.95 కోట్లుగా వచ్చి యున్నది.

ఈ ప్రాజెక్టు చేయుట వలన నగరపాలక సంస్థకు అందుబాటులోకి వచ్చు 32 ఎకరముల స్థలము యొక్క విలువ ప్రస్తుతము బేసిక్ రేటు ఆధారముగా చదరపు గజానికి రూ.12,100/-లు చొప్పున మొత్తము 32 ఎకరములకు షుమారుగా రూ.187.40 కోట్లు (32 ఎకరములు x 4840 చదరపు గజాలు x రూ.12,100/-లు). దీనిని నగరపాలక సంస్థ ఆదాయవనరుగా మార్చుకొనవచ్చును.

కావున, ఈ పని నిమిత్తము అగు మొత్తము రూ.24.95 కోట్లను ఖర్చు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన ఆమోదం కొరకు మరియు ఈ మొత్తములో 12వ ఆర్థిక సంఘం వారిచే విడుదల చేయబడిన రూ.9.00 కోట్లు పోను మిగతా రూ.15.95 కోట్లు స్వచ్ఛ బారత్ గ్రాంటుగా మంజూరు చేయుటకు లేదా జనరల్ నిధుల నుండి ఖర్చు చేయుటకు ప్రభుత్వం వారిని కోరుటకు వ్రాసిన ప్రియాంబుల్ ఆమోదం కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.CE-132462/2017)

9/9 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వాహన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించుటకు విజయవాడ నగరములో 20 పార్కింగు ప్రదేశముల నందు అత్యాధునిక టెక్నాలజీ వినియోగించి వాహనదారులకు సౌకర్యం కలుగజేయు స్మార్ట్ పార్కింగును ఏర్పాటు చేయుట కొరకు ది.18-09-2017న టెండరు నోటీసును ఈనాడు దినపత్రిక నందు ప్రచురించటమైనది. బిడ్‌దారులకు అవగాహనా సమావేశమును (Pre-bid meeting) ది.03-10-2017న ఏర్పాటుచేసి స్మార్ట్ పార్కింగు గురించి సాంకేతిక అంశములు, ఆర్థిక అంశములు మరియు వసూలు చేయవలసిన ఫీజులు అన్ని అంశములను వివరించటమైనది. పైన తెలియచేయబడిన టెండరు నోటీసునకు స్పందించి ఈ క్రింద తెలియచేయబడిన 3 సంస్థలు తమ బిడ్‌లను దాఖలు చేసినారు.

| Sl. No. | *Smart Parking India (P) Ltd.,* | | *Winsun Tech.* | | *Clean swich India Pvt.Ltd.,* | |
|---|---|---|---|---|---|---|
| | Technically Secured Marks | Quoted lease rent per one year Rs. | Technically Secured Marks | Quoted lease rent per one year Rs. | Technically Secured Marks | Quoted lease rent per one year Rs. |
| 1 | 84 | 2,25,00,000 | 70 | 2,22,03,000 | 10 | 2,15,00,000 |

పైన తెలియచేయబడిన ప్రకారం విజయవాడ నగరములో పేర్కొనబడిన 20 పార్కింగ్ ప్రదేశముల (list enclosed) కొరకు ముగ్గురు బిడ్డర్‌లు బిడ్‌లు దాఖలు చేసినారు. అందలి హెచ్చు మొత్తము కోట్ చేసిన స్మార్ట్ పార్కింగ్ ఇండియా (ప్రై) లిమిటెడ్ వారు సంవత్సరమునకు పార్కింగ్ ఫీజు వసూలు చేసుకొను లీజు నిమిత్తము రూ.2,25,00,000/-లు కోట్ చేసినారు. మరియు వారికి సాంకేతికముగా అత్యధికముగా 84 మార్కులు వచ్చినవి. పై వివరణ దృష్ట్యా స్మార్ట్ పార్కింగ్ ఇండియా (ప్రై) లిమిటెడ్ వారిని హెచ్చు బిడ్డర్‌గా గుర్తించి వారి బిడ్‌ను ఆమోదించుచూ, 2 సంవత్సరముల కాలమునకు లీజుకు కేటాయించుచూ సంవత్సర అద్దె రూ.2,25,00,000/-లకు Letter of Acceptance ను సర్వీసు ప్రొవైడర్ వారికి జారీ చేయటమైనది. స్మార్ట్ పార్కింగ్ ఇండియా (ప్రై) లిమిటెడ్ వారు చెల్లించవలసిన సంవత్సర అద్దెలో కొంత భాగం రూ.1,20,00,000/-లు యాక్సిస్ బ్యాంకు లిమిటెడ్ డిమాండు డ్రాఫ్ట్ నెం.054894, 054895, ది.29-01-2018 ద్వారా చెల్లించినారు. సదరు పైకమును నగరపాలక సంస్థ నిధులకు జమ చేయటమైనది.

స్మార్ట్ పార్కింగ్ నిర్వాహకులు మొదటి మూడు గంటల పార్కింగ్ సమయమునకు పార్కింగ్ ఫీజు ద్విచక్ర వాహనములకు రూ.10/-లు, మూడు చక్ర వాహనములు అనగా ఆటోలకు రూ.20/-లు, నాలుగు చక్ర వాహనములకు రూ.30/-లు తదుపరి ప్రతి రెండు గంటలకు పైన తెలియచేయబడిన ఫీజుల క్రమము ననుసరించి రూ.10/-, రూ.15/-,

రూ.20/-లు చొప్పున వాహనదారుల నుండి సర్వీసు ప్రొవైడర్ వసూలు చేసుకొనుటకు అనుమతి మంజూరు కోరటమైనది.

సదరు పార్కింగ్ ప్రదేశములో నిర్వహణకు అయ్యే వ్యయం మొత్తం వారే భరించవలయునని మరియు స్మార్ట్ పార్కింగును 20 పార్కింగు ప్రదేశములందు అమలు పరచుటకు సర్వీసు ప్రొవైడర్ అయిన స్మార్ట్ పార్కింగ్ ఇండియా (ప్రై) లిమిటెడ్ వారి వద్ద నుండి బ్యాలెన్సు వార్షిక అద్దె రూ.1,05,00,000/-లు వసూలు చేసిన తదుపరి సదరు 20 పార్కింగ్ ప్రదేశములను అప్పగించుటకు మరియు వారితో లీజు అగ్రిమెంటు చేసుకొనుటకు, సర్వీసు ప్రొవైడర్ తన సొంత ఖర్చులతో అగ్రిమెంటు రిజిస్ట్రేషన్ చేయించుటకు పైన తెలియజేయబడిన విషయములలో నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N2-111676/2017)

10/10- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పారిశుద్ధ్య నిర్వహణ కొరకు 443 డ్వాక్వా/సి.యం.ఇ.వై గ్రూపులలో 2984 మంది వర్కర్లు కౌన్సిల్ తీర్మానం నెం.293, తేది.13-12-2017 ప్రకారం విధులు నిర్వహించడం జరుగుతున్నది.

ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థ యందు 2984 మంది వర్కర్లు మాత్రమే విధులు నిర్వహించుచున్నారు. సదరు వర్కర్లు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య పనులు (రోడ్లు ఊడ్చుట, మురుగు కాలువలు శుభ్రం చేయుట, ప్రతి ఇంటి నుండి బుట్టల ద్వారా చెత్తను సేకరించుట, చెత్తను బిన్నులలో మరియు టిప్పర్లలోకి ఎత్తుట, డ్రైయిన్ల నుండి సిల్టు తీయుట మొదలగు పనులు) చేయుటకుగాను వర్కర్లు గ్రూపులుగా ఏర్పడడమైనది. ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థ యందు పారిశుద్ధ్య పనులు 2984 వర్కర్లు 443 గ్రూపులుగా ఏర్పడి కార్పోరేషన్ వారు పొందుపరచిన నియమ నిబంధనలకు లోబడి ఒడంబడిక పత్రమును సమర్పించి పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరుగుచున్నది.

సదరు గ్రూపు యొక్క ఒప్పంద కాలపరిమితి (ది.01-01-2018 నుండి ది.31-03-2018 వరకు) కౌన్సిల్ వారి తీర్మానం నెం.293, తేది.13-12-2017 ప్రకారం ది.31-03-2018తో ముగియుచున్నది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ పాత పద్ధతి ద్వారానే అనగా 443 గ్రూపుల వారిచే సృష్టి చేయబడిన 2984 మంది డ్వాక్వా / సి.యం.ఇ.వై వర్కర్ల ద్వారా మరియొక్క 4 నెలలు అనగా ది.01-04-2018 నుండి ది.31-07-2018 వరకు పారిశుద్ధ్యపు పనులు కొనసాగించుటకును, అందులకు అగు వ్యయము షుమారు రూ.14 కోట్లను మంజూరు చేయవలసినదిగాను మరియు 2018-19 ఆర్థిక సంవత్సరమునకు సాధారణ నిధులలో డ్వాక్వా/సి.యం.ఇ.వై వర్కర్ల వేతనం క్రింద రూ.42 కోట్లు ప్రొవిజన్ కూడా చూపబడినదనియు, కావున సదరు 14 కోట్ల మొత్తమును వేతనములుగా చెల్లించుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచటమైనది.

(Rc.F15-113014/2015)

11/11 -విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన విభాగంలో సెంట్రల్ డివైడర్, గ్రీన్ బెల్టులు మరియు పచ్చదనం నిర్వహణ కొరకు 91 మంది పర్మినెంటు వర్కర్లు మరియు 22 DWCUA/CMEY గ్రూపుల ద్వారా షుమారు 144 మంది వర్కర్లు విధులు నిర్వహించడం జరుగుచున్నది. సదరు వర్కర్లు వివిధ పార్కుల నందు పాదులు చేయుట, కలుపు మొక్కలు పీకుట, 103 కంప్లైంట్లను పూర్తి చేయుట, అవసరమైన చోట్ల కొమ్మలు తొలగించుట, క్రొత్త పార్కులను అభివృద్ధి చేయుట, తోట పనులు, నర్సరీలలో మొక్కలు పెంచుట, ఊడ్చుట, చెత్త ఎత్తుట మొదలగు పనులు చేయుదురు.

ఉద్యానవన శాఖ నందు ఉన్న పర్మినెంటు వర్కర్లు తక్కువగా ఉన్నందున పైన పేర్కొన్న పనులు నిర్వహించుటకుగాను (UCD) ద్వారా 144 మంది వర్కర్స్ 22 గ్రూపుల ద్వారా పై నిబంధనలకు అనుగుణంగా గతంలో కేటాయించబడినారు. వీరు కార్పోరేషన్‌వారు పొందుపరచిన నియమ నిబంధనలకు లోబడి అంగీకార పత్రము సమర్పించి ఆయా పనులు నిర్వహించడం జరుగుచున్నది. సదరు గ్రూపుల కాలపరిమితి ది.31-03-2018 వరకు స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.71/147, తేది.09-08-2017 నందు వారిని కొనసాగించుటకు ఆమోదించియున్నారు.

సదరు వర్కర్స్‌నకు గవర్నమెంటు వారి G.O.Ms.No.224, dt.13-10-2015 ననుసరించి కనీస వేతనం రూ.11,000/-లు చెల్లించవలసియున్నది. 1 సం. కాలమునకుగాను అనగా 144 మంది వర్కర్లకుగాను ది.01-04-2018 నుండి ది.31-03-2019 వరకు షుమారుగా రూ.200 లక్షలు అంచనా వ్యయం అవసరమగును. కనీస వేతనముతోపాటుగా Insurance, EPF లందు యజమాని వాటాతో సహా కలిపి మరియు ESI కూడా చెల్లించవలసియున్నది. సదరు ఖర్చు నిమిత్తం 2018-2019 సంవత్సరము బడ్జెట్ అంచనాల యందు ఎవెన్యు మరియు తోటల నిర్వహణ పద్దు నెం. 230-51-01 నందు రూ.200 లక్షలు కేటాయించడమైనది.

కావున, సదరు 22 గ్రూపులకు చెందిన 144 మందిని 1 సం. కాలముపాటు అనగా ది.01-04-2018 నుండి ది.31-03-2019 వరకు కొనసాగించుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.No.H2-127725/15)

12/12 - అసిస్టెంటు డివిజనల్ ఇంజనీరు, ఆపరేషన్ డి2, సబ్-డివిజన్, విజయవాడ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఎ.పి.లిమిటెడ్ వారు న్యూ రాజరాజేశ్వరీపేట, నందమూరునగర్, సుబ్బరాజునగర్ తదితర ఏరియాలలో బహుళ అంతస్తుల నిర్మాణములు చేపట్టుచున్నందున విద్యుత్ సరఫరా విస్తృతముగా ఏర్పాటు చేయవలసి వున్నది. కావున సదరు ఏరియాలో కొత్త సబ్ స్టేషన్ నిర్మాణము చేయవలసి వున్నందున వారి లేఖ నెంబరు ADE/Op/D2 /VJA/Sub-Eng/F.No./D.No.1358/17, dt.25-11-2017 52వ డివిజన్ నందు కొత్త రాజరాజేశ్వరీపేట పోలీస్ స్టేషన్, అజిత్‌సింగ్‌నగర్ ఏరియా పరిసర ప్రాంతాలలో 33/11 కె.వి. కొత్త సబ్ స్టేషన్ నిర్మించుటకు 40 మీటర్లు x 30 మీటర్లు గల ఖాళీ నివేశన స్థలమును కేటాయించవలసినదిగా కోరియున్నారు.

శ్రీ బొండా ఉమామహేశ్వరరావు గారు సెంట్రల్ నియోజక వర్గ శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ వారి లేఖ నెం.1151/2017, ది.14-12-2017 నందు కొత్త రాజరాజేశ్వరీపేట పోలీసు స్టేషన్, అజిత్‌సింగ్‌నగర్ సమీపములో 33/11 కె.వి. కొత్త సబ్ స్టేషన్ నిర్మించుటకు 40 మీటర్లు x 30 మీటర్లు గల ఖాళీ నివేశన స్థలమును కేటాయించవలసినదిగా వారి లేఖ ద్వారా కోరియున్నారు.

అందుపై సదరు ప్రతిపాదిత స్థలమును టౌన్ సర్వేయరు గారు పరిశీలించి సదరు స్థలము రాజరాజేశ్వరీపేట ఏరియాలో L.P.No.1/2001 నందలి రెండు స్థలములుగా చుట్టూ ప్రహరీగోడ కలిగి తుప్పలతో నిండి రెవెన్యూ వార్డు నెం.14, బ్లాకు నెం.5, ఎన్.టి.ఎస్ నెం.3 అయి రెండు స్థలములు కలిపి 1227.76 చ.గ. అయి వున్నవని వారి రిమార్కుల ద్వారా తెలియజేసియున్నారు.

సదరు స్థలం స్మశానం కొరకు కేటాయించబడి మరలా దానిని G+3గా మార్చబడి, G+3 భవన నిర్మాణము జరుపగా మిగిలిన స్థలములో సబ్ స్టేషన్ కొరకు కేటాయించిన సదరు స్థలమునకు ఉత్తరమున 60'-0", తూర్పు 40'-0", పడమర 40'-0" ల రోడ్డు కలిగి మరియు దక్షిణమున 32 x 32 = 1024 ప్లాటులు కలిగిన రాజీవ్ గృహ కల్ప G+3 భవనం కలదు. సదరు భవనము మరియు పరిసర ప్రాంతాల వారికి కావలసిన మెరుగైన విద్యుత్తును

అందచేయుటకు సబ్ స్టేషన్ నిర్మాణము చేయుటకుగాను సదరు 1227.76 చ.గ.లకు గాను ప్రస్తుత మార్కెట్ విలువ రూ.9,900/-లు చొప్పున మొత్తము స్థలము విలువ రూ.1,21,54,824/-లు (అక్షరాలా ఒక కోటి ఇరవై ఒక్క లక్ష యాభై నాలుగు వేల ఎనిమిది వందల ఇరవై నాలుగు రూపాయలు) మాత్రమే చెల్లించినచో సదరు స్థలమును ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బదలాయించదగును.

కావున, అసిస్టెంటు డివిజనల్ ఇంజనీరు, ఆపరేషన్ డి2, సబ్-డివిజన్, విజయవాడ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఎ.పి.లిమిటెడ్ వారు కోరిన స్థలము 52వ డివిజను నందు కొత్త రాజరాజేశ్వరీపేట పోలీసు స్టేషన్ దగ్గర, అజిత్‌సింగ్‌నగర్‌లో రెవెన్యూ వార్డు నెం.14, బ్లాకు నెం.5, ఎన్.టి.ఎస్ నెం.3 గల ఖాళీ నివేశన స్థలమును 33/11 కె.వి. కొత్త సబ్ స్టేషన్ నిర్మించుటకు స్థలమును కేటాయించు విషయములో గౌరవ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు వుంచిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.
(Rc.G4-101768/2017)

13/13- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ (J2) డిపార్టుమెంట్ వారు మెమో నెం.829451/12/2017, ది.31-10-2017 లేఖతో నంజనగుడ్ శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం, క్యాంపు మంత్రాలయం, కర్నూల్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారు మఠం బ్రాంచ్, వేద పాఠశాల స్కూలు ధ్యాన మందిర నిర్మాణము కొరకు రెండు ఎకరముల స్థలము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని ప్రాంతము నందు కేటాయించవలసినదిగా కోరిన అర్జీని పంపుచూ నిబంధనల ననుసరించి రిపోర్టు ఇవ్వవలసినదిగా ప్రస్తుతము ఉన్న రూల్స్ ప్రకారముగా తగు స్థలము కేటాయించవలసినదిగా కోరియున్నారు.

అందుపై విజయవాడ నగరపాలక సంస్థ సర్వేయరు వారు వారి రిపోర్టు నందు రెవిన్యూ వార్డ్ నెం.11, బ్లాక్ నెం.23, NTS No.1242 నందు భాగములు అయి మునిసిపల్ పోరంబోకు స్థలముగా సర్వే రికార్డుల యందు వున్నది. (1) మెడికల్ ఆఫీసర్స్ క్వార్టర్స్ బిల్డింగ్ విస్తీర్ణము 502.25 చ.గ.లు మరియు (2) పడమర వైపు బిల్డింగ్ విస్తీర్ణము 550.61 అయి వున్నదని తెలియపరచినారు.

కాని, ది.13-12-2017న జరిగిన సర్వ సభ్య సమావేశము నందు 3/211వ అంశముగా విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన స్థలములలో కొన్ని భవనములు శిథిలావస్థలో వున్న ఆస్తులలో ఆదాయము రాక నిరుపయోగముగా వుండి స్థలములలో కొంత మేర ఆక్రమణలు జరుగు అవకాశము వున్నందున సదరు స్థలములలో PPP Mode ద్వారా మరియు బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ (BOT) సిస్టం ననుసరించి అభివృద్ధిపర్చుకొనుటకు అనుమతి కోరిన స్థలములలో సదరు స్థలము వరుస నెంబరు: 1 గా వున్నదని తెలియజేయడమైనది. సదరు ప్రతిపాదన వాయిదా వేయడమైనది.

కావున, నంజనగుడ్ శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం, క్యాంపు మంత్రాలయం, కర్నూల్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారు ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్యాపిటల్ రీజియన్ నందు గల లబ్బీపేట ఏరియా నందలి బృందావన్ కాలనీ నందు మఠం నిర్మించుకొనుటకు (502.25 + 550.61) 1052.86 చ.గ.ల స్థలము కేటాయించుచూ ప్రభుత్వము వారికి పంపుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి2-141780/2015)

14/14- విజయవాడ నగరములో కృష్ణా పుష్కరములు ఘనంగా నిర్వహించుటకు మరియు పుష్కర స్నానమాచరించుటకు వచ్చిన యాత్రికుల సౌకర్యార్ధం నగరములో అభివృద్ధి పనులు చేపట్టుట జరిగినది. అందులో భాగముగా పుష్కర ఘాట్లను అభివృద్ధి పరచుటకు భ్రమరాంబపురంలో కృష్ణలంక ప్రాంతములో ఘాట్‌ను ఏర్పాటు చేయుటలో ఆ ప్రదేశములో వున్న ఇళ్ళను తొలగించుట జరిగినది.

సదరు ప్రాంతములో తొలగించిన ఇళ్ళ సముదాయములో శ్రీమతి మాదాల సుబ్బమ్మ, భర్త: బ్రహ్మయ్య, డోరు నెం.41-21-66, భ్రమరాంబపురం, కృష్ణలంక, విజయవాడ యొక్క స్థల విస్తీర్ణము 87.00 చ.గజములు స్థలములో గల ఇంటిని తొలగించుట జరిగింది.

స్థల యజమానులైన శ్రీమతి మాదాల సుబ్బమ్మ, భర్త: బ్రహ్మయ్య గారు విజయవాడ నగరపాలక సంస్థ పై హైకోర్టు WP.MP.No.21573/16 గల ఇల్లు తొలగింపుకు వ్యతిరేకముగా దాఖలు చేసినారు. మధ్యంతర ఉత్తర్వులు పొందినారు. విజయవాడ నగరపాలక సంస్థ పై కోర్టు ధిక్కారణంగా కేసు నమోదు అయిన సి.సి.నెంబరు: 1932/2016.

సదరు స్థల యజమానులైన శ్రీమతి మాదాల సుబ్బమ్మ, భర్త: బ్రహ్మయ్య గారు ప్రభుత్వము వారు జారీ చేసిన పట్టా ద్వారా యాజమాన్యపు హక్కును కలిగియున్నారు. మరియు సదరు స్థలములో నిర్మాణము చేసియున్నారు. సదరు భవన నిర్మాణమునకు ఎటువంటి అనుమతిని పొంది యుండలేదు.

మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్, హైదరాబాదు వారి సలహా మేరకు సదరు స్థల యజమానులైన శ్రీమతి మాదాల సుబ్బమ్మ, భర్త: బ్రహ్మయ్య గారిని విజయవాడ నగరపాలక సంస్థ ది.13-03-2018 & 16-03-2018 చర్చల నిమిత్తము ఆహ్వానించుట జరిగినది. సదరు చర్చల యందు వారు చాలా పేదవారమని సదరు స్థలము పట్టా స్థలమని మరియు పెద్ద మొత్తములో సొమ్మును వెచ్చించి ఇల్లు నిర్మాణము చేసుకొన్నామని అకస్మాత్తుగా ఇల్లు తొలగించుట వలన తీవ్రంగా నష్ట పోయామని ఆర్థికంగా వెనుకబడినవారమని, మానసికంగా వారి కుటుంబ సభ్యులు వేదన చెందామని ప్రస్తుతం కొత్తగా ఇల్లు కొనుగోలు చేయలేని పరిస్థితులలో ఉన్నామని తమ సంపాదన అంతటిని తొలగించబడిన ఇంటి నిర్మాణము కొరకు వెచ్చించడం జరిగినదని తెలియజేసి JnNURM స్కీము క్రింద ఇళ్ళతోపాటుగా టి.డి.ఆర్ బాండ్లు యిప్పించవలసినదిగా కోరియున్నారు.

టి.డి.ఆర్ బాండ్లు మంజూరు చేయుటకు G.O.Ms.No.168 MA Department, dt.07-04-2012 ప్రకారం సదరు స్థలం రిజిస్టర్డు భూమిగా వుండవలయును. కానీ స్థల యజమాని గృహ నిర్మాణము చేసుకున్న స్థలం పట్టా ద్వారా పొందిన ప్రభుత్వ స్థలమై వున్నది. కావున సదరు స్థల యజమానికి టి.డి.ఆర్ బాండు మంజూరు చేయుటకు G.O.Ms.No.168 MA Department, dt.07-04-2012 ప్రకారం అవకాశం లేదు, కేవలం వారి అర్హత ప్రకారం JnNURM స్కీము క్రింద ఇల్లును మంజూరు చేయుటకు మాత్రమే అవకాశం కలదు.

హైకోర్టు WP.MP.No.21573/16 పై కోర్టు ధిక్కారణగా కేసు నమోదు అయిన సి.సి. నెంబరు: 1932/2016 నకు వాయిదా ది.28-03-2018న ఉన్నందున ది.13-03-2018 & 16-03-2018 చర్చల ప్రకారం స్థల యజమానికి టి.డి.ఆర్ బాండు 1:2 ప్రకారం జారీ చేయుట జరిగినది. సదరు అంశమును కౌన్సిల్ వారికి ర్యాటిఫికేషన్ నిమిత్తము వుంచడమైనది.

(Rc.G7-136621/2016)

15/15- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన కోర్టు కేసులు హైకోర్టు, హైదరాబాదు నందు వాదించుటకుగాను శ్రీ బాలాజీ, మేడమల్లి, అడ్వకేట్‌ను స్టాండింగ్ కౌన్సిలుగా 3 సంవత్సరముల కాలము నియమించుచూ జి.ఓ.ఆర్.టి. నెం.286 లా (జి) డిపార్టుమెంటు, తేది.12-12-2017 ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు జారీ చేసినారు.

ఛార్జి తీసుకొనిన నాటి నుండి 3 సంవత్సరములు లేక వారి సర్వీసు రద్దుపరచుట ఏది ముందు అయితే అప్పటి వరకు నియమించినారు. జి.ఓ.ఆర్.టి. నెం.798, తేది.02-05-07 ప్రకారం అడ్వకేటు ఫీజులు చెల్లించవలసియున్నది.

జి.ఓ.ఆర్.టి. నెం.286 లా (జి) డిపార్టుమెంటు, తేది.12-12-2017 గల ఉత్తర్వులను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.L3-100011/18)

16/16- ప్రభుత్వము వారు జారీ చేసిన G.O.Ms.No.28, dt.01-03-2018 నందు పింఛనుదారులకు పింఛనుపై చెల్లించు డియర్‌నెస్ అలవెన్సును ఈ దిగువ తెలిపిన విధముగా పెంపుదల చేయుచూ సదరు ఉత్తర్వులు రాష్ట్రములోని అన్ని నగరపాలక సంస్థలకు వర్తింపచేయుచూ ఉత్తర్వులను జారీ చేసినారు.

1) 2015 PRC ప్రకారం పింఛను పొందు పింఛనుదారులకు 22.008% నుండి 24.104% వరకు పెంచుతూ,
2) 2010 PRC ప్రకారం పింఛను పొందు పింఛనుదారులకు 99.296% నుండి 102.720% వరకు పెంచుతూ,
3) 2005 PRC ప్రకారం పింఛను పొందు పింఛనుదారులకు 232.674% నుండి 240.210% వరకు పెంచుతూ,
4) 1999 PRC ప్రకారం పింఛను పొందు పింఛనుదారులకు 232.312% నుండి 238.856% వరకు పెంచుతూ

సదరు పై తెలిపిన విధముగా డియర్‌నెస్ అలవెన్సు పెంపుదలను తేది.01-01-2017 నుండి తేది.28-02-2018 వరకు బకాయిలను పింఛనుదారులకు మార్చి, 2018 నెలకు సంబంధించి ఏప్రిల్, 2018 నెలలో చెల్లించు పింఛనుతోపాటు చెల్లించవలసినదిగా ఆదేశించియున్నారు.

కావున, ప్రభుత్వం వారి ఉత్తర్వులు - G.O.Ms.No.28, dt.01-03-2018 నందు సూచించినట్లు, డియర్‌నెస్ అలవెన్సును విజయవాడ నగరపాలక సంస్థలోని అందరు సర్వీసు పింఛనుదార్లకు మరియు కుటుంబ పింఛనుదార్లకు వర్తింపచేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-135320/2015 )

17/17- ప్రభుత్వం వారు జారీ చేసిన G.O.Ms.No.27, dt.28-02-2018లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మునిసిపల్ కార్పోరేషను ఉద్యోగులకు కరువు భత్యము 22.008% నుండి 24.104% వరకు పెంచుతూ తేది.01-01-2017 నుండి తేది.28-02-2018 వరకు ప్రావిడెంటు ఫండు ఖాతాలో జమచేయుటకు గాను మరియు తేది.01-03-2018వ నెల జీతము నుండి నగదు రూపములో పెంచిన కరువు భత్యమును చెల్లించుటకుగాను సదరు G.O. ను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.C1-120905-15 -- E.No.18700)

**శ్రీమతి షేక్ బీజాన్ బి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

18/18- 36వ డివిజనులో గల నైజాంగేటు అవుట్ ఫాల్ డ్రైను పనులు సరిగా జరగని కారణంగా అక్కడ ప్రతిరోజూ షుమారు రెండు ట్రాక్టర్ల చెత్త నిలిచిపోవుట వలన బ్యాక్ వాటర్ వచ్చేస్తుంది. దీనివలన స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున, అవుట్ ఫాల్ డ్రైను వద్ద ఒక జె.సి.బీ.ని, ట్రాక్టర్‌ను ఉంచి ప్రతిరోజూ అక్కడకు వచ్చే చెత్తను తొలగించే ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

19/19- అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీ, బాలింతలకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేసినప్పటికీ కూడా వారు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి వెళ్ళుటకు చాలా ఇబ్బందిపడుచున్నారు. కావున గతంలో ఇచ్చే విధంగా రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:**

20/20 - జనన మరణ సర్టిఫికేట్స్ ఇచ్చునపుడు ఆ సర్టిఫికేట్స్‌లో కొన్ని కొన్ని spelling mistakes జరుగుచున్నవి. అందువలన ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉన్నది. కార్పోరేషన్ చుట్టూ పదే పదే రావడం, తిరిగి వెళ్ళిపోవడం ప్రజలకు ఇబ్బందిగా ఉంది. కనుక, తప్పులు దొర్లకుండా Birth & Death certificates ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

21/21- విజయవాడ నగరంలో భర్త ఎడబాటుకు గురైన మరియు భర్త చనిపోయిన వితంతు మహిళలు, ఒంటరి మహిళగా జీవిస్తూ అనేక ఆర్థిక, సామాజిక సమస్యలు ఎదుర్కొనుచున్నారు. అలాగే కిడ్నీ వ్యాధిగ్రస్తులు అనేక మంది ప్రాణాపాయ వ్యాధితో దుర్భర జీవనం సాగిస్తున్నారు.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఒంటరి మహిళల అభ్యున్నతికి మరియు కిడ్నీ వ్యాధికి డయాలసిస్ చేయించుకుంటున్న వ్యాధిగ్రస్తులను ఆదుకోవడానికి ప్రత్యేక పెన్షను సౌకర్యం కల్పించుటకు తగు చర్యలు చేపట్టుటకు కృషి చేస్తుంది.

కావున, విజయవాడ నగరంలోని ఒంటరి మహిళలను మరియు కిడ్నీ వ్యాధిగ్రస్తులను గుర్తించుటకు తగు సర్వే ప్రక్రియను చేపట్టి వారి జీవన అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుండి పెన్షన్లు మంజూరు అగునట్లు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

22/22- విజయవాడ నగరంలోని అన్ని డివిజన్లలో ఉన్న పెద్ద అవుట్‌ఫాల్ డ్రైయిన్స్ మరియు ప్రధానమైన రహదార్లు, రోడ్ల వెంబడి ఇరువైపులా ఉన్న పెద్ద డ్రైయిన్స్ నందు సిల్టు విపరీతంగా నిల్వ ఉంటుంది. దీనివలన మురుగు సక్రమంగా ప్రవహించకపోవడం వలన దోమలు విపరీతంగా ఉద్భవించి అంటురోగాలకి గురి అవుచున్నారు.

రాబోవు వర్షాకాలమునకు ముందుగానే నగరంలో ఉన్న పెద్ద అవుట్‌ఫాల్ డ్రైయిన్స్, ప్రధానమైన రహదార్లు, రోడ్ల ప్రక్కన సైడు డ్రైయిన్స్‌లోని సిల్టును వేసవికాలంలోనే పూర్తిగా తొలగించుటకు అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు వెంటనే చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:**

23/23- నగరపాలక సంస్థలో హెల్త్ అసిస్టెంటు పోస్టులు 24 ఖాళీగా వున్నవి. ప్రజలకు యిబ్బందులు కలగకుండా చూడాలి. అర్హత కలిగిన వారిని Health Assistantగా నియమించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

24/24- రాష్ట్రంలోని అతి పెద్ద దేవాలయాలలో రెండవ స్థానంలో వున్న విజయవాడ కనకదుర్గమ్మ వారి దేవస్థానంలో దర్శనానికి కార్పోరేటర్లను సామాన్య భక్తులుగా పరిగణిస్తూ ప్రత్యేక దర్శనానికి ప్రోటోకాల్ లేదని (P.R.O) దర్శనాన్ని ప్రత్యేకంగా ఇప్పించకపోవటం వలన ప్రజా ప్రతినిధులుగా గంటలు గంటలు క్యూలో నిలబడి దర్శనం చేసుకోవటం వలన సమయం ఎక్కువ పడుతుందని దర్శనానికి కార్పోరేటర్లు వెళ్ళడమే తగ్గిపోయింది. కనుక, స్థానిక ప్రజా ప్రతినిధులతోపాటు కార్పోరేటర్లకు కూడా స్థానిక ప్రజా ప్రతినిధుల హోదాని కల్పిస్తూ ప్రోటోకాల్ కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

25/25- 24వ డివిజన్ నందు గల స్వర్గపురి నందు గల బాత్ రూమ్స్‌లో టైల్స్ పాడైపోయి నందు వలన వెంటనే మరమ్మత్తులు చేయించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

26/26- 24వ డివిజన్ నందు గల స్వర్గపురి నందు ఆడ వారికి లేడీస్ స్నానపు గదులు మరియు లేడీస్ బాత్ రూమ్స్‌ను ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

27/27- విజయవాడ నగరంలో ఉన్నటువంటి విజుయవాడ నగరపాలక సంస్థ మున్సిపల్ స్కూల్ యందు పదవ తరగతి విద్యార్థులకు అదనపు క్లాసులు పెట్టడం జరుగుతుంది. కావున, గత సంవత్సరం విద్యార్థులకు " అల్పాహారం కార్యక్రమం " ఏర్పాటు చేసినట్లుగా ~~ఈ~~ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి సుకాశి సరిత, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

28/28- ఆంధ్రుల ఆరాధ్యుడు పేద, బడుగు వర్గాల అభ్యున్నతికై నిరంతరం కృషి చేసి ఎన్నో ప్రభుత్వ పథకాలను మనకు అందించిన మన అన్న కీ.శే. మాజీ ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులైన శ్రీ నందమూరి తారక రామారావు గారి కాంస్య విగ్రహమును ఏర్పాటు చేయాలని డివిజన్ ప్రజానీకం కోరిక మేరకు అన్న గారి కాంస్య విగ్రహాన్ని మా 34వ డివిజన్‌లో ఏర్పాటు చేయ తలపెట్టినాము.

అన్నగారి కాంస్య విగ్రహము కె.టి.రోడ్డు నుండి పితాని అప్పలస్వామి వీధి ప్రవేశ మార్గములో నున్న డివైడర్ మధ్యలో ప్రతిష్ఠించుటకు అక్కడ ట్రాఫిక్‌కు అంతరాయం గానీ, ఏ విధమైన అడ్డంకులు గానీ లేవు. కనుక, ఆ చిరస్మరణీయ మహనీయుని కాంస్య విగ్రహమును ఏర్పాటు చేసుకొనుటకు అనుమతి మంజూరు చేయవలెనని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ బుల్లా విజయకుమార్, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

29/29- 50వ డివిజన్‌లో యువతకు "జిమ్" ప్రారంభించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

30/30- 28వ డివిజను పరిధి శివాలయం సెంటర్‌లో ట్రాఫిక్ వలన రద్దీ మరియు ప్రమాదాల ప్రాంతంగా వుంటున్నది. కావున, ఆ ప్రాంతంలో ఒక సర్కిల్ నిర్మిస్తే ట్రాఫిక్ ఇబ్బందుల నుండి ప్రజలకు ప్రమాదాలు కలగకుండా వుంటాయి. కావున, త్వరితగతిన టౌన్ ప్లానింగ్ సెక్షన్ ద్వారా పరిశీలించి చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

31/31 - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతి పెద్ద దేవాలయములలో ద్వితీయ స్థానములో మరియు రాజధాని ప్రాంతములలో ఉన్న విజయవాడ కనకదుర్గమ్మ వారి దేవస్థానములో దర్శనానికి కార్పోరేటర్లు వెళితే సామాన్య భక్తులుగా పరిగణిస్తూ ప్రత్యేక దర్శనానికి ప్రోటోకాల్ లేదని దర్శనానికి ప్రత్యేకంగా చూడమని దేవస్థాన సిబ్బంది, పోలీస్ సిబ్బంది చెప్పడం వలన ప్రజా ప్రతినిధులుగా గంటలు, పూటలు క్యూలో నిలబడి దర్శనం చేసుకోవటం వలన ఎక్కువ సమయం పడుతుందని కార్పోరేటర్లు కనకదుర్గమ్మ దర్శనానికి పండుగ సమయాలలో వెళ్ళలేకపోతున్నాము.

కనుక, స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు కార్పోరేటర్లకు కూడా స్థానిక ప్రజా ప్రతినిధి హోదా కల్పిస్తూ ప్రోటోకాల్ కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

32/32 - కృష్ణలంకలోని 14, 15, 16, 22 డివిజన్లలోని ప్రజలు వారి వారి జీవనం కొరకు, చదువుల కొరకు ఇతర పనులకు బందరు కాలువపై ఉన్నటువంటి పశువుల హాస్పటల్ వంతెన (నేతాజీ బ్రిడ్జి), స్క్యూ బ్రిడ్జి, బందరు కాలువపై వై.వి.రావు హాస్పటల్ రోడ్డును కలుపుతూ నిర్మించ తలపెట్టిన మరొక వంతెన మీదుగా బందరు రోడ్డు వైపుగా ప్రయాణించవలసి వున్నది. ఇలా చేస్తున్నటువంటి ప్రయాణాలలో నిత్యం సదరు NH-5 (old) New 65 మార్గం ద్వారా ప్రతిరోజూ వేలాది వాహనాల రాకపోకల మధ్య రోజూ అనేకమంది ప్రాణాలు పోగొట్టుకొనుట, అంగవికలాంగులు అగుట జరుచున్నది. గృహము నుండి బయలుదేరిన వ్యక్తులు ఏ నిమిషానికి ఏమి జరుగుతుందో! సజీవముగా ఇంటికి తిరిగి వచ్చేవరకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని అభద్రతా భావంతో జీవిస్తున్నటువంటి సదరు ప్రాంత ప్రజల మనో భావాలకు అనుగుణముగా కనకదుర్గమ్మ వారధి నుంచి స్క్యూ బ్రిడ్జి వరకు ఫ్లై-ఓవరు (పై వంతెన) నిర్మించవలసినదిగా విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

33/33- 14వ డివిజన్ నివాస గృహములతో పూర్తిగా నిండి ఉండుట వలన గృహములకు అవసరమైన మేరకు పూర్తి స్థాయిలో విద్యుత్తును సరఫరా చేయుటకు 33/11 KV ఇండోర్ సబ్-స్టేషన్ అవసరమై యున్నందున డివిజన్‌లోని N.రఘు రోడ్డులో వున్నటువంటి ఖాళీ నివేశన స్థలాన్ని AP Transco వారికి కార్పోరేషన్ వారి షరతులకు అనుగుణంగా అనుమతిని మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:**

34/34- అజిత్‌సింగ్‌నగర్, ప్రకాష్‌నగర్, వాంబేకాలనీ, శాంతినగర్ ఏరియాలలో జనాభా పెరిగారు. ట్రాఫిక్ సమస్య చాలా ఎక్కువగా ఉన్నది. కనుక, వాంబే కాలనీ నుండి రైల్వే ట్రాక్ మీదుగా దేవీనగర్, మధురానగర్ వెళ్ళుటకు ఫ్లై-ఓవరు నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

35/35 - 28వ డివిజను పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో కెప్టెన్ పెమ్మిరెడ్డి సూర్య ప్రకాశరావు త్రికోణ పార్కు ప్రక్కన ఉన్న నగరపాలక సంస్థ స్థలములో ఆక్రమణలు ఎక్కువగా ఉన్నందున వారందరికీ PPO పద్ధతిలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి, కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

36/36 - 28వ డివిజను పరిధిలోని జనాబ్ జలీల్ ఖాన్ 300 @ 450 Sft కాలనీలో స్థానిక ప్రజల కోరిక మేరకు గతములో క్రిష్టియన్స్‌కి 200 చ.గ.లు పార్ధనా మందిరమునకు కేటాయించినారు. అదే విధముగా హిందువులకు రామాలయం నిర్మించుకొనుటకు 200 చ.గ.లు స్థలమును కేటాయించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

37/37- 49వ డివిజను పాత రాజరాజేశ్వరీ పేటలో "0" బల్బు దగ్గర నైజాంగేటు అవుట్‌ఫాల్ డ్రైను పనులు గతంలో రైల్వే కాంట్రాక్టరు సరిగా చేయలేదు. సిమెంటు బిళ్ళలు ఎత్తుపల్లాలు వేయటంతో అక్కడి మురికి నీరంతా బుడమేరులోకి కలవాలి. ఎక్కడి చెత్త అక్కడే వుంటున్నది. స్థానిక ప్రజలు ప్రతిరోజూ చెత్త ఆగిపోవుచుండటంతో, ఆ దుర్వాసనతో పిల్లలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. బడ్జెట్‌లో బుడమేరుకు కేటాయించిన నిధులతో కట్టినది కాబట్టి రైల్వే కాంట్రాక్టర్‌ని పిలిపించి "0" బల్బు దగ్గర ఎత్తు పల్లాలను సరి చేయించి మురికి నీరంతా బుడమేరులోకి వెళ్లేలాగా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు మరియు</u>**
**<u>వై.యస్.ఆర్. సి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

38/38 - స్మార్ట్ పార్కింగ్ నగర వ్యాప్తంగా కాకుండా మొదట 1 లేదా 2 స్థలాల్లో Pilot Project నిర్వహించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

39/39 - రెవెన్యూ విభాగం ద్వారా వసూలు చేయు ఆస్థిపన్ను నోటీసులు ఇదివరకు 6 నెలల కొకసారి యివ్వడం జరిగేది. కానీ యిప్పుడు సంవత్సరానికి ఒకసారి యిస్తుండటంతో పన్నులపై వడ్డీలు వసూలు చేస్తున్నారు. కనుక యిదివరకు లాగానే 6 నెలలకు ఒకసారి నోటీసులు యిచ్చేవిధంగా తీర్మానించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

40/40- నాలుగేళ్ళుగా 7% నీటి, డ్రైనేజి ఛార్జీలు పెరుగుతూ నేటికి 28% గా పెరిగి ప్రజలపై భారంగా మారింది. ఈ కౌన్సిల్ ప్రతి ఏటా 7% నీటి ఛార్జీల పెరుగుదలను అదుపు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడం జరిగింది. కానీ, యిప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సమాధానం రాలేదు. కనుక, మరియొకసారి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

41/41 - నగరపాలక సంస్థ ద్వారా మంజూరు చేయు అన్ని సబ్సిడీ లోన్లనూ (SC, BC, Minority etc.,) బ్యాంకర్లు ప్రజలను యిబ్బంది పెట్టకుండా యిచ్చే విధంగా చర్యలు తీసుకోగలరు.

42/42- చంద్రన్న భీమా కార్డులు నగర పరిధిలో కొన్ని మాత్రమే యివ్వటం జరిగింది. అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికీ కార్డు అందే విధంగా బ్యాలన్సు కార్డులు డివిజన్లలో పంపిణీ చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

43/43 - విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాల కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన ఉద్యోగ సిబ్బంది ప్రభుత్వం శాంక్షన్ చేయబడిన లిస్టు కన్నా చాలా తక్కువ మంది పని చేయుచున్నారు. కారణం వారు ఉద్యోగ విరమణ పొందుట వలన వారి స్థానంలో నూతనంగా క్రొత్త వారికి అవకాశం కల్పించపోవడం వలన శాంక్షన్ చేయబడిన పోస్టుల కన్నా పనిచేసే సిబ్బంది తక్కువగా ఉన్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ రాజధాని ప్రాంతానికి అతి చేరువలో ఉన్నందున పని చేసే ఉద్యోగ కార్మికులపై అధిక పని వత్తిడి ఏర్పడుచున్నది.

కావున, ప్రభుత్వం శాంక్షన్ చేయబడిన పోస్టులకు అనుగుణంగా ఉద్యోగ, కార్మికులని నియమించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

44/44- విజయవాడ నగరపాలక సంస్థ నిర్వహించిన వివిధ సర్వేల ద్వారా గుర్తింపు జరిగిన చంద్రన్న భీమా లబ్ధిదారులందరికీ వెంటనే చంద్రన్న భీమా గుర్తింపు కార్డులు మంజూరు అగునట్లు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

45/45- విజయవాడ నగరంలో ఇటీవల జన్మభూమి కార్యక్రమం నిర్వహణ సందర్భంగా అర్హులైన వివిధ పెన్షన్లు చిన్న చిన్న కారణాల వలన తొలగించిన వారి కుటుంబ ఆర్ధిక పరిస్థితులరీత్యా సర్వే నిర్వహించి లబ్ధిదారులను అర్హులుగా గుర్తించే విధంగా తగు చర్యలు చేపట్టాలని, అలాగే శాంక్షన్ చేయబడిన అర్హులైన లబ్ధిదారులకు వెంటనే పింఛన్లు పంపిణీ చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

46/46 - విజయవాడ నగరపాలక సంస్థ ఆర్ధిక పరిస్థితి బాగా లేనందున నగర అభివృద్ధికి విఘాతం ఏర్పడుచున్నది. కావున నగరపాలక సంస్థ ఉద్యోగ, కార్మికుల వేతనాలు 010 పద్ధతి ద్వారా చెల్లించు విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు ఉత్తర్వులు అమలు చేయవలసినగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు మరియు</u>**
**<u>వై.యస్.ఆర్. సి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

47/47- నగరపాలక సంస్థ ఆర్ధిక పరిస్థితి దృష్ట్యా 010 రాష్ట్ర ప్రభుత్వాన్ని అమలు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

48/48- నగరపాలక సంస్థ పరిధిలోని PHC సెంటర్లలో పని చేయుచున్న ఆశా వర్కర్ల జీతాలు పెంపు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

49/49- ఇటీవల జన్మభూమిలో డివిజన్ల వారీగా మంజూరు చేసిన పెన్షన్లలో కొంతమంది లబ్ధిదారులకు కొర్రి వేయటం జరిగింది. వారికి వెంటనే పింఛన్లు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

50/50- ప్రజల సౌకర్యార్థం మరలా ఇండివిడ్యువల్ టాయిలెట్స్ ఇళ్ళల్లో కట్టించుకొనుటకు నగరపాలక సంస్థ వారు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

51/51 - విజయవాడ నగరపాలక సంస్థలో CDMA వారి మాడ్యూల్స్ తెచ్చిన పన్నుల విధానం వలన ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. అంతేకాక దీని గురించి ప్రజా ప్రతినిధులను నిలదీస్తున్నారు. అర్ధ సం.ము మధ్యలో క్రొత్త పన్నుల విధానం అమలు చేయుట వలన ప్రజలకు మరియు ప్రజా ప్రతినిధులకు కూడా చాలా యిబ్బందికరంగా ఉన్నది. ప్రజలపై వడ్డీ భారం పడటం వలన నగరపాలక సంస్థ ప్రతినిధులను చాలా రకాలుగా దూషిస్తున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ఒక I.A.S., అధికారి అధీనములో నడుచుచున్నది. అయినప్పటికీ పంచాయితీ మండలాలలో ఉన్న పద్ధతిని ప్రవేశపెట్టుట సరియైన విధానం కాదు. అర్ధ సం.ము మధ్యలో ఉన్నది. ముందుగా ఇంట్రస్టు వచ్చుట వలన ప్రజలకు చాలా

భారంగా మారినది. సదరు విషయాన్ని నోటీసు ఇవ్వకుండా అమలు చేయుట వలన అందరూ దీనిని వ్యతిరేకిస్తూ ప్రజా ప్రతినిధులను నిలదీసి దూషిస్తున్నారు. విజయవాడ నగరపాలక సంస్థలో పాత పద్ధతిలో పన్నుల విధానమును మరలా పునరుద్ధరించు ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

52/52- విజయవాడ నగరపాలక సంస్థలో CDMA విధానం ప్రవేశపెట్టుట వలన ఏదైతే VLT టాక్సు ఉన్నదో దానిని పంచాయితీలలో వున్న విధానం కొనసాగించినచో మనకు వచ్చే నాలుగు సం.ల ఖాళీ స్థలాల పన్నును నష్టపోతాము. CDMA విధానం పంచాయితీ, మునిసిపాలిటీలకు వర్తించును. కానీ, ఒక I.A.S., ఆఫీసరు గారి ఆధ్వర్యంలో నడుచుచున్న కార్పోరేషన్‌కు ఈ పద్ధతి సరియైనది కాదు. ఈ పద్ధతిని తక్షణమే నిలిపి వేసి విజయవాడ నగరపాలక సంస్థలోని పాత విధానమునే ప్రవేశపెట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి ఎరుబోతు శ్రావణి, 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

53/53- 52వ డివిజన్ ప్రాంతములో ఎక్కువగా ఇళ్ళ నిర్మాణం జరుగుట వలన కరంటు సమస్య ఎక్కువగా ఉంటున్నది. కనుక, APSPDCL వారు 33/11 KV సబ్-స్టేషన్ నిర్మించుటకు అంగీకరించినారు. కనుక, G+3 అపార్టుమెంట్ల వద్ద ఉన్న VMC ఖాళీ స్థలమును వారికి కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

54/54- విజయవాడ నగరంలో వ్యాపార కూడలి అయినటువంటి వన్‌టౌన్ నందు ప్రతిరోజూ వివిధ ప్రాంతాల నుండి వచ్చేటటువంటి ప్రజలు (స్త్రీ మరియు పురుషులు) మల, మూత్రాల విసర్జన కొరకు అవసరమయినటువంటి సౌకర్యం లేకపోవుట వలన ముఖ్యంగా పురుషులు కెనాల్ ప్రక్కన వున్న ప్రదేశాలను మలమూత్రాలను విసర్జించటానికి వినియోగించడం వలన తక్షణం కెనాల్ రోడ్డులోని ఏదైనా ప్రాంతంలో ప్రజల వినియోగార్ధం మలమూత్ర విసర్జనశాలను నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

55/55- కె.ఎల్.రావు పార్కు వద్ద గల స్విమ్మింగ్ పూల్ గోడ అంబేద్కర్‌నగర్ మరియు రాజీవ్‌శర్మనగర్ ప్రాంత ప్రజలు రాకపోకలు సాగించుటకు అడ్డుగా వున్నది. గోడను అడ్డు తొలగించి షుమారు 2,000 మంది ప్రజలు రాకపోకలు సాగించుటకు రోడ్డు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు:</u>**

56/56- విజయవాడ నగర పరిధిలో రాజధాని ఏర్పడిన నేపథ్యములో భవన నిర్మాణాలు వూపందుకున్న విషయం మనందరికీ తెలుసు. కానీ భవన నిర్మాణాలు చేసిన తదుపరి ఆస్తిపన్ను, నీటి పన్ను, డ్రైనేజి పన్ను విధింపు సకాలములో జరుగక నగరపాలక సంస్థ ఆర్థికముగా నష్టపోతున్నది. 5, 6 లక్షల జనాభా వున్న కాలములో వున్న సిబ్బంది నేటికీ విధులు నిర్వహిస్తున్నారు. కనుక, 13 మంది రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు 20 మందిగా పెంచుటకు మరియు ప్రతి సర్కిల్‌కూ అదనముగా ఒక్కొక్క రెవిన్యూ ఆఫీసరును నియమించుటకు ప్రతిపాదించుచున్నాను.

57/57- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన షాపింగ్ కాంప్లెక్సులు పాతవి కావటం, నిర్వహణ సక్రమంగా లేకపోవటం వలన ఎవరయినా ఖాళీ చేసినట్లయితే G.O.No.56 ప్రకారం క్యాపిటల్ విలువ మరియు నిర్మాణ వ్యయము మీద కనీసము అద్దెలు నిర్ణయించటం జరుగుతుంది. అయితే కాంప్లెక్సులు పాతవి కావటం వలన ప్రైవేటు కాంప్లెక్సులు కొత్తవి కావటం వాటిలో వున్న సౌకర్యాలు మన కాంప్లెక్సులలో లేకపోవటం వలన G.O.No.56 ప్రకారం అద్దెలు నిర్ణయించినట్లయితే ఎవ్వరూ కాంప్లెక్సులోని షాపులు తీసుకోకపోవటం వలన ఆర్థికముగా నష్టం జరుగుతున్నది. ఇటువంటి షాపుల విషయములో అద్దె నిర్ణయాధికారం స్టాండింగ్ కమిటీ లేదా కౌన్సిల్‌కు అప్పగించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుటకు ప్రతిపాదించుచున్నాను.

58/58- స్వచ్ఛ సర్వేక్షణ 2018 లో ఉత్తమ ర్యాంకు సాధించే విషయములో కమీషనర్ J.నివాస్ గారు ప్రజారోగ్య మరియు ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తమ వంతు కృషిని బాగా చేశారు. అందుకు అందరికీ అభినందనలు. శానిటేషన్ కేవలం మునిసిపల్ రోడ్లు మరియు స్కూల్స్ కార్యాలయాలలో వుంటే సరిపోదు. నగరములోని అన్ని కార్యాలయాలు, వ్యాపార సంస్థలు, షాపులు, పాఠశాలలు, సినిమా హాల్స్ కూడా పరిశుభ్రముగా ఉండేట్టు చూడవలసిన బాధ్యత నగరపాలక సంస్థ మీద వుంది.

కావున, నగరములోని అన్ని కార్యాలయాలు, వ్యాపార సంస్థలు, షాపులు, పాఠశాలలు, సినిమా హాల్స్, హాస్పటల్స్‌లో శుచి, శుభ్రతలను పరిశీలించుటకు తగు సూచనలను, చర్యలను చేపట్టుటకు ప్రత్యేకంగా ఒక అధికారిని, కొందరు సిబ్బందిని బృందాలుగా ఏర్పరిచి నెలలో ఒకసారి కనీసం పరిశీలించినట్లయితే మరింత మంచి ఫలితాలు పొందవచ్చునని ఆ విధముగా చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

59/59- కార్పోరేషన్ పరిధిలో దేవీనగర్, వాంబేకాలనీ, న్యూ రాజరాజేశ్వరీపేట ప్రాంతములలో కార్పోరేషన్ Allot చేసిన Plots రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

60/60- భూ వినియోగ మార్పిడి కొరకు రాష్ట్ర ప్రభుత్వానికి భూమి యజమాని (NALA) నాలా పన్ను 2% కట్టుచున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా అందులో 1% నగరపాలక సంస్థకు ఇవ్వవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

61/61- నగరపాలక సంస్థ ట్రేడ్ లైసెన్సులకుగాను సినిమా హాల్స్, షాపింగ్ మాల్స్, విలాసవంతమైన షోరూమ్స్ వగైరాలపై కోర్టు వారు నగరపాలక సంస్థకు వ్యతిరేకముగా తీర్పు ఇచ్చినట్లు తెలిసినది. అందువలన చాలా పెద్ద మొత్తములో సంస్థ ఆదాయం కోల్పోవటమే కాక ఆయా వ్యాపార కార్యకలాపాలపై నియంత్రణ వుండుట లేదు. కనుక, సత్వరమే D&O Trade License ల షెడ్యూల్సు సమగ్రంగా మరియు సమూలముగా పున:వ్యవస్థీకరించి న్యాయపరమైన చిక్కులు లేకుండా గెజిట్ నోటిఫికేషన్ వగైరా విధి విధానాలను పాటిస్తూ సత్వరమే గరిష్టముగా 3 నెలల లోగా చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ఎమ్.డి.నజీర్ హుస్సేన్, 10వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

62/62- విజయవాడ నగరపాలక సంస్థ నందు గల ఉన్నత పాఠశాలలలో చదివిన విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు తగినన్ని లేనందువలన పేదవారికి, మధ్య తరగతి వారికి ప్రైవేటు కళాశాలలో ఫీజుల భారం అధికమవుతున్నది. కనుక, అవకాశం మరియు సౌకర్యాలు ఉన్నటువంటి నగరపాలక సంస్థ హై స్కూళ్ళ యందు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

63/63- విజయవాడ నగరపాలక సంస్థ నందు అభివృద్ధి చెందిన డివిజన్లలో అనగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి, వీధి దీపాలు, రోడ్లు, మంచినీటి సదుపాయము మొ.గు సదుపాయములన్నీ ఉన్న ప్రదేశాలలో ఇంటి నిర్మాణమునకు సంబంధించి ప్లాన్ల మంజూరుకు 14% లే-అవుట్ ఛార్జీలు విధించటం జరుగుచున్నది. గత 15 సం.లు క్రితం భూమి విలువలు గవర్నమెంటు విలువ ప్రకారం చాలా తక్కువగా ఉన్నందువలన ప్రజలకు ఇబ్బంది కలిగేది కాదు. కానీ, ఈ రోజున గవర్నమెంటు వ్యాల్యూ విపరీతంగా పెరిగినందువలన చిన్న చిన్న గృహ నిర్మాణములు చేపట్టుకునేవారు వారి గృహ నిర్మాణమునకు అయ్యే ఖర్చుల కన్నా ఈ ఛార్జీల భారం అధికమవుచున్నందువలన దీనిని పునఃపరిశీలించి సామాన్య మానవులకు అందుబాటులో ఉండే విధంగా 4% చేయవలసినదిగాను, 15 సం.లు కంటే ఎక్కువ ఇంటి పన్ను కట్టిన వారికి డెవలప్‌మెంటు ఛార్జీలు మినహాయించవలసినదిగాను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

64/64- విజయవాడ నగరపాలక సంస్థ పాఠశాలల ఆవరణ యందు వాచ్‌మెన్‌లు గానీ, ఆయాలు గానీ లేనందువలన నిర్మానుష్యంగా ఉండి, చీకటిపడిన తరువాత ఆకతాయి మూకలు చేరి, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుచున్నారు. దీనివలన మన నగరపాలక సంస్థ ఆస్తులకు నష్టము వాటిల్లుచున్నది. రానున్న కాలములో వేసవి శెలవులు ప్రారంభమవుతున్నందువలన అవసరమైన పాఠశాలలను గుర్తించి నగరపాలక సంస్థ అధికారుల పర్యవేక్షణలో తాత్కాలిక సెక్యూరిటీ గార్డులను, ఆయాలను త్వరితగతిన ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :</u>**

65/65- విజయవాడ వన్‌టౌన్ భవానీపురం, విద్యాధరపురం ప్రాంతంలో JnNURM అధిక నిధులు వెచ్చించి భూగర్భ డ్రైనేజీ పథకమును పైపు లైన్ల పనులు పూర్తి చేయబడి ఉన్నాయి. కానీ పైపు లైన్లు డ్రైనేజీ సంప్ (STP)లకు అనుసంధానం చర్యలు త్వరగా పూర్తి చేయవలసి ఉన్నది. JnNURM ద్వారా భూగర్భ డ్రైనేజీ పథకం ఏర్పాటు చేయుటకు కేటాయించి ఖర్చు చేసినప్పటికీ నగరపాలక సంస్థకు రావల్సిన కోట్లాది రూపాయలు రెవిన్యూ ఆదాయం వచ్చే భూగర్భ డ్రైనేజీ గృహ వినియోగ కనెక్షన్లు ఏర్పాటు చర్యలు చేపట్టకపోవడం వలన నగరపాలక సంస్థకు ఆర్థిక నష్టం కలుగుచున్నది.

కావున, వన్‌టౌన్, భవానీపురం, విద్యాధరపురం తదితర ప్రాంతాలలో గృహ వినియోగ భూగర్భ డ్రైనేజీ కనెక్షన్లు త్వరితంగా పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

66/66- విజయవాడ నగరంలో JnNURM-BSUP హౌసింగ్ పథకం ద్వారా నిర్మించి కేటాయించబడిన నివాస గృహాలు లబ్దిదారులలో ఎలాటీస్, నాన్-ఎలాటీస్ నివాసస్తులకి రిజిస్ట్రేషన్ అవసరమైన వరకు వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టి పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

67/67- విజయవాడ నగరం విస్తీర్ణం పెరగడం, రాజధానికి అతి చేరువలో ఉన్నందున జనాభా కూడా అధికమవుచున్నారు. నగరాన్ని రాష్ట్ర ప్రభుత్వం 3 రెవిన్యూ మండలాలుగా విభజించుటకు వాని ద్వారా నగర పౌర సేవలు, సంక్షేమ పథకాలు నగర ప్రజలకి త్వరితగతిన చేరువ చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించుచున్నది.

విజయవాడ నగరంలో MG రోడ్డులో, అజిత్‌సింగ్‌నగర్, పటమట ప్రాంతాలలో క్రీడా స్టేడియమ్‌లు నిర్మించబడి క్రీడా నైపుణ్యం, వ్యాయామం, వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేయబడి ఉన్నవి. కానీ నూతనంగా విస్తరిస్తున్న విద్యాధరపురం, భవానీపురం మండల రెవిన్యూ కేంద్ర పరిధిలో క్రీడా స్టేడియం నిర్మించబడలేదు. కావున గతంలో ప్రభుత్వం స్టేడియమ్ నిర్మాణానికి అనుగుణంగా చేపట్టిన చర్యలలో భాగంగానే విద్యాధరపురం కార్మిక శాఖకు చెందిన స్థలంలో క్రీడా స్టేడియమ్ నిర్మాణానికి తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

68/68- విజయవాడ నగరంలో పేద, మధ్య తరగతి ప్రజానీకం నివాస గృహాలు కొండ ప్రాంతంలో ఉన్నవి. నగరపాలక సంస్థ ద్వారా రోడ్లు, డ్రైయిన్లు, ర్యాంపులు, మంచినీరు, లైట్లు తదితర సౌకర్యాలు కల్పించబడి రెవిన్యూ విభాగం వారు ఇంటి పన్నులు వగైరాలు ఏర్పాటు చేయబడి ఉన్నాయి.

కావున, కొండ ప్రాంతంలో నివాస గృహాలు ఏర్పాటు చేసుకొని స్వంత ఇంటి నివాసస్తులుగా ఉన్న వారందరికీ నివాస స్థలమునకు పట్టాలిచ్చి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించుటకు తగు చర్యలు ప్రభుత్వం చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

69/69- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వివిధ పాఠశాలలు, హై స్కూల్సు నందు అవసరమైన ప్రాంతాలలో వెంటనే అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు నిర్మాణాలు వేసవి కాలంలో పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ గండూరి మహేష్, 47వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

70/70- సత్యనారాయణపురం 47వ డివిజను నందు డంపర్ బిన్స్ పూర్తిగా పాడైనవి. వాటి ప్లేసులో కామ్‌పాక్ట్ బిన్స్ ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :</u>**

71/71- విజయవాడ నగరంలో ప్రభుత్వ సంక్షేమ పెన్షన్లు వృద్ధాప్య, వికలాంగుల, వితంతు తదితర పెన్షన్లు యిప్పటి వరకు పెన్షన్ లబ్దిదారుని బ్యాంక్ అక్కౌంట్స్‌కి నేరుగా నగరపాలక సంస్థ ద్వారా జమ చేయబడుచున్నవి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ననుసరించి ది.01-04-2018 నుండి ప్రతి డివిజన్‌లో వున్న మొత్తం పెన్షన్లు కూడా నగరపాలక సంస్థ ఉద్యోగులు స్వయంగా పెన్షన్ లబ్దిదారునికి అందజేయవలసియున్నది. గతంలో పెన్షన్లు పంపిణీ కార్యాలయాల వద్ద మౌళిక సదుపాయలు కల్పించకపోవడం వలన విజయవాడ నగరంలో ముగ్గురు వృద్ధ మహిళలు మృతి చెందిన సంఘటనలు జరిగినవి.

కావున, నగరంలో ప్రతి డివిజన్ నందు పెన్షన్లు పంపిణీ చేయు కార్యాలయం వద్ద అవసరమైన మౌళిక సదుపాయాలు త్వరితగతిన ఏర్పాటు చేయవలసినదిగా నగరపాలక సంస్థ అధికారులను కోరుతూ ప్రతిపాదించడమైనది.

**ది.16-03-2018న జరిగిన క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నుండి కౌన్సిల్‌నందు ప్రవేశపెట్టబడిన ప్రతిపాదనలు**

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.2, తేది: 16-03-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

72/72- 28వ డివిజన్ పరిధిలో మహ్మదీయ కో-ఆపరేటివ్ ప్లాట్స్‌లలోని డోర్ నెం.76-1-37A నుండి 76-1-60A వరకు డోర్ నెంబర్లు గల రోడ్డునకు "రావిళ్ళ" వారి వీధిగా పేరు పెట్టాలని ఆ వీధిలో నివసిస్తున్న నివాసస్తులు కోరినారు. కావున, డోర్ నెం.76-1-37A నుండి 76-1-60A వరకు గల రోడ్డునకు "రావిళ్ళ" వారి వీధి గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ కావటి దామోదర రావు, 15వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.3, తేది: 16-03-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

73/73- 15వ డివిజన్‌లో వంగవీటి మోహన రంగా ప్రసూతి వైద్యశాల మరియు శానిటరీ కార్యాలయం, పట్టణ పేదరిక నిర్మూలనా విభాగమునకు చెందిన కార్యాలయములు కలవు. సదరు కార్యాలయముల ప్రాంగణములో యిటీవల నలుగురు ప్రముఖుల విగ్రహాలు ఏర్పాటు చేయుటకు కౌన్సిల్ ఆమోదము కూడా పొంది విగ్రహముల ఏర్పాటు జరిగినది. సదరు మొత్తము భవన సముదాయములు, విగ్రహముల ప్రాంగణమునకు కలిపి "కీర్తిశేషులు పింగళి వెంకయ్య స్మారక నగరపాలక సంస్థ సభా ప్రాంగణము" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.4, తేది: 16-03-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

74/74- 24వ డివిజన్ పరిధిలోని పోలీస్ కాలనీ లే అవుట్ ప్రాంతంలో డోర్ నెం.76-14-84 నుండి 76-14-113 వరకు గల రోడ్డునకు స్థానిక ప్రజల సూచన మేరకు "దేవిరెడ్డి కోమలాదేవి రోడ్డు" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను (పోలీస్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ సొసైటీ వారి లేఖ యిందుతో జతపర్చడమైనది).

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.5, తేది: 16-03-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

75/75- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేట కంసాలి పేటలో డోర్ నెం.19-8-2 నుండి డోర్ నెం.19-8-19 వరకు "మేరిక పూడి వెంకట కోటయ్య" గారి వీధి గా స్థానికుల కోరిక మేరకు నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి ఎరుబోతు శ్రావణి, 52వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.7, తేది: 16-03-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

76/76- 52వ డివిజన్ నందమూరి నగర్, వెంకయ్య స్వామి గుడి ప్రక్కన ప్రధాన రోడ్డుకు అక్కడ నివసించుచున్న ప్రజల కోరిక మేరకు "సాగి హనుమంతరాజు" రోడ్డుగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను (నివాసితుల లేఖ యిందుతో జతపర్చడమైనది).

**శ్రీ గోగుల వెంకట రమణా రావు, డిప్యూటీ మేయరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.8, తేది: 16-03-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

77/77- అజిత్‌సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంటు ప్రక్కన G+3 Houses నిర్మాణం కొన్ని జరిగినవి, కొన్ని జరుగుచున్నవి. ఆ G+3 ఇళ్ళ సముదాయానికి "శ్రీ నారా చంద్రబాబు నాయుడు నగర్" గా (ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు) పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబర్ మరియు క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ ఛైర్మన్ ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.9, తేది: 16-03-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

78/78 - 13వ డివిజన్‌లోని పటమటలంక నేతాజీ వీధిలో చిన్న వీధి కలదు. ఆ వీధికి " చిలుకూరి వారి వీధి" గా పేరు పెట్టవలసినదిగా స్థానిక ప్రజలు కోరినారు. కావున, సదరు వీధికి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు మరియు
ఎక్స్-అఫిషియో మెంబర్లకు,
గౌరవ మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గారికి.

నకలు:- అందరు సూపరింటెండెంటులకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్) గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనర్, ఐలా, ఆటోనగర్, విజయవాడ.
,, కమీషనర్ గారి టేబుల్‌నకు,
,, నోటీసు బోర్డునకు.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

***

**శ్రీ షేక్ ఆసిఫ్, 40వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:**

79/79- 40వ డివిజన్‌లో అంగన్ వాడీ కేంద్రాలు లేవు. స్లమ్ ఏరియా కాబట్టి అంగన్‌వాడీ కేంద్రము ఏర్పాటు చేయాలి. డివిజన్‌లో వున్న ఒక్క అంగన్‌వాడీ కేంద్రాన్ని 37వ డివిజన్‌లో కలిపేశారు. ఈ నేపధ్యంలో డివిజన్‌లో అంగన్‌వాడీ కేంద్రం లేక గర్భిణీ, బాలింతలు, చిన్నారులు ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి డివిజన్‌లోని మహ్మద్‌ఆలీపురం పాఠశాలలోని ఒక గదిలో అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

80/80- 40వ డివిజన్‌లోని నెహ్రూ రోడ్డు వెంబడి రోడ్డు విస్తరణ పనులు తక్షణం పూర్తి చేయాలి. అందులోని భవన యజమానులకు సంబంధించిన నష్ట పరిహారం చెల్లింపులు పూర్తిచేసి, డ్రైనేజి తదితర మౌళిక సదుపాయములు తక్షణం కల్పించాలని ప్రతిపాదించుచున్నాను.

81/81- 40వ డివిజన్‌లో గాంధీజీ మహిళా కళాశాల వద్ద, కొత్తపేట గణపతిరావు రోడ్డులోని కృష్ణవేణి క్లాత్ మార్కెట్ సెంటర్‌లో బస్టాపుల నిర్మాణానికై గత నాలుగు సంవత్సరములుగా కోరుతున్నాను, పట్టించుకోవడం లేదు. తక్షణమే ఆ ప్రాంతములలో బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించుచున్నాను. అదే విధముగా రైల్వే వెస్ట్ బుకింగ్, గణపతి రావు రోడ్డు, నూతనంగా నిర్మాణం చేసిన రోడ్ల వెంబడి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుచున్నాను. మరియు రైల్వే వెస్ట్ బుకింగ్ వద్ద కూడా బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:**

82/82- 30వ డివిజన్‌లో గల అర్బన్ హెల్త్ సెంటర్ నందు గల ఖాళీ స్థలంలో 30వ డివిజన్ డ్వాక్వా గ్రూపు మీటింగ్‌నకు మరియు వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లు ఇవ్వటానికి రూము మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**జనాబ్ జలీల్ ఖాన్, ఎం.ఎల్.ఏ., విజయవాడ పశ్చిమ నియోజక వర్గము వారి ప్రతిపాదనలు:**

83/83- కె.ఎల్. రావు నగర్ ప్రాంతములో అనేక కొత్త ఇళ్ళ నిర్మాణము, మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్ మరియు అపార్టుమెంట్స్ నిర్మాణము జరుగుచున్నందున కె.ఎల్. రావు నగర్ ప్రాముఖ్యతను సంతరించుకున్నది. ఈ ప్రాంతములో తరచుగా లో-ఓల్టేజ్ సమస్య ఉత్పన్నమగుచున్నందు వలన, ప్రజల నుండి కంప్లైంట్స్ వచ్చుచున్నవి. 33/11 కె.వి. సబ్-స్టేషను లేనందువలన కొత్త సర్వీస్ కనెక్షన్స్ యిచ్చుటకు కూడా అవకాశము వుండుట లేదు.

ఇందువలన గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ ప్రాంతములో మరొక మూడు 33/11 కె.వి. సబ్-స్టేషన్లు నిర్మించుకొనవలసినదిగా కోరినారు. కనుక, కె.ఎల్. రావు పార్కు లేదా మరుపిళ్ళ చిట్టి పార్కు ఏరియాలలో 33/11 కె.వి. సబ్-స్టేషను ఏర్పాటు చేయుటకు APSPDCL వారికి స్థలం కేటాయించుటకు ప్రతిపాదించుచున్నాను.

84/84- భవానీపురం ప్రాంతములో అనేక కొత్త ఇళ్ళ నిర్మాణము, మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్ మరియు అపార్టుమెంట్స్ నిర్మాణము జరుగుచున్నందున భవానీపురం ప్రాముఖ్యతను సంతరించుకున్నది. ఈ ప్రాంతములో తరచుగా లో- ఓల్టేజ్ సమస్య ఉత్పన్నమగుచున్నందు వలన, ప్రజల నుండి కంప్లైంట్స్ వచ్చుచున్నవి. 33/11 కె.వి. సబ్-స్టేషను లేనందువలన కొత్త సర్వీస్ కనెక్షన్స్ యిచ్చుటకు కూడా అవకాశము వుండుట లేదు.

ఇందువలన గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ ప్రాంతములో మరొక మూడు 33/11 కె.వి. సబ్-స్టేషన్లు నిర్మించుకొనవలసినదిగా కోరినారు. కనుక, భవానీపురం లారీ స్టాండు ఏరియాలో 30 x 20 Sq.Mts., విస్తీర్ణము గల స్థలమును 33/11 కె.వి. సబ్-స్టేషను ఏర్పాటు చేయుటకు APSPDCL వారికి కేటాయించుటకు ప్రతిపాదించుచున్నాను.

*****

**<u>ది.11-04-2018 బుధవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము</u>**

85/85- శ్రీమతి కె. విజయశ్రీ, SA(PS), GNR MC ఉన్నత పాఠశాలలో పనిచేయుచూ తన కుటుంబ పరిస్థితుల దృష్ట్యా ది.30-04-2018 నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు. అందుపై ఆఫీసువారు ది.21-02-2018న గల నోటీసులో స్వచ్ఛంద పదవీ విరమణ విషయమై మరియొకసారి పునరాలోచించి నిర్ణయము తీసుకోవలసినదిగా తెలియచేయగా ది.25-02-2018వ తేదీ గల ఆమె లేఖలో శ్రీమతి కె.విజయశ్రీ, SA(PS), GNR MC ఉన్నత పాఠశాల, తాను స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు కుటుంబ సభ్యులతో పునరాలోచన చేసి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు నిర్ణయించుకున్న కారణంగా తనని స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

కావున, శ్రీమతి కె.విజయశ్రీ, SA(PS), GNR MC ఉన్నత పాఠశాల గారిని ది.30-04-2018 ఆమె యొక్క అభ్యర్ధనను పరిగణలోనికి తీసుకొని, ఆమెను స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతిస్తూ వ్రాసిన ఆఫీసు సూచికను చదవటమైనది.
(Rc.K3-146621/2018)

86/86- విజయవాడ నగరములో JnNURM పథకం క్రింద చేపట్టిన జక్కంపూడిలోని 20 MLD సామర్ధ్యము గల ట్రీట్‌మెంటు ప్లాంటు మరియు ఆటోనగర్‌లోని 10 MLD సామర్ధ్యము గల సీవేజి ట్రీట్‌మెంటు ప్లాంటులు నిధుల కొరత కారణముగా అసంపూర్తిగా ఉన్నవి. ఈ రెండు అసంపూర్తి సీవేజి ట్రీట్‌మెంటు ప్లాంటులను పూర్తి చేయుటకు అవసరమగు నిధుల విడుదల కొరకు ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ (APUFIDC) వారితో అనేక ఉత్తర ప్రత్యుత్తరములు జరిపిన పిదప ఈ ఆఫీసు వారి లేఖ నెం.10196/ JnNURM/2006, తేది.26-10-2017కు ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ (APUFIDC) వారు స్పందిస్తూ నగరపాలక సంస్థ అడిగిన రూ.8.35 కోట్ల మొత్తమును JnNURM రివాల్వింగ్ ఫండ్ నుండి అప్పుగా ఇచ్చుటకు వారి లేఖ నెం.1012/APUFIDC/JRF/Loans to ULBs/2017, తేది.13-11-2017 ద్వారా అంగీకరించినారు. ఈ అప్పును మంజూరు చేయుటకు సెక్యూరిటీగా ఒక Escrow ఎక్కౌంటు ద్వారా నగరపాలక సంస్థ రెవిన్యూను ఆ ఎక్కౌంటుకు జమ చేయవలసియున్నది మరియు JnNURM నిర్దేశించిన షరతులకు లోబడి అప్పును తీసుకొనవలసియున్నది. మరల ఈ అప్పును 15 సంవత్సరముల కాలములో 7.50%

వడ్డీతో తిరిగి చెల్లించవలసియున్నది. ఈ షరతుల కాపీని కౌన్సిల్ వారికి సమాచారము నిమిత్తం జతపరచడమైనది.

పై తెలిపిన రూ.8.35 కోట్ల అప్పును పొందిన యెడల అసంపూర్తిగా నిలిచిపోయిన జక్కంపూడి మరియు ఆటోనగర్ STP లను పూర్తిచేసి తద్వారా 1 టౌన్ ప్రాంతము, గుణదల, కామినేనినగర్, నాగార్జున నగర్ మరియు కరెన్సీనగర్ ప్రాంతములలో ప్రతి ఇంటికీ యు.జి.డి కనెక్షన్ ఇచ్చుట జరుగును. ఆటోనగర్ నందు ప్రస్తుతమున్న STP కు సామర్ధ్యమునకు మించి మురుగునీరు వచ్చుచున్న దృష్ట్యా అసంపూర్తిగా నున్న క్రొత్త STP ను వినియోగములోనికి తీసుకురావలసిన ఆవశ్యకత ఎంతయినా వున్నది. తద్వారా నగరములో ఉత్పత్తి అగు మురుగునీటిని సాంకేతిక పద్ధతిలో మురుగునీటి శుద్ధి ప్లాంటు (STP) కు తరలించి శుద్ధి చేయుట జరుగును. అటులనే ఈ రెండు STP ల క్రింద సుమారు 15,000 ల యు.జి.డి కనెక్షన్లు ఇచ్చుట ద్వారా నగరపాలక సంస్ధకు ఆదాయం చేకూరును.

కావున, పై తెలిపిన విషయము అనగా రూ.8.35 కోట్ల అప్పును JnNURM రివాల్వింగ్ ఫండ్ నుండి షరతులకు లోబడి ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ (APUFIDC) వారి ద్వారా పొందుటకు కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచడమైనది.

(Rc.No.CE-10196/2006)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

87/87 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల కబేళా ప్రాంతములో రెవెన్యూ వార్డు నెం.13, ఎన్.టి.ఎస్.నెం.6/1 మరియు బ్లాకు నెంబరు 1 లో గల ఖాళీ స్థలము ఎకర 0.92 సెంట్ల స్థలము సర్వే రికార్డుల ప్రకారం మునిసిపల్ పోరంబోకు స్థలముగా నమోదు వున్నది. సదరు స్థలము విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములో కలదు. ఆ స్థలము నందు షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణము చేయుటకు సదరు స్థలము భూ వినియోగ మార్పిడి చేయవలసి వున్నది.

కావున, ఎకర 0.92 సెంట్ల ఖాళీ స్థలము నందు షాపింగ్ కాంప్లెక్సు PPP పద్ధతి ద్వారా లేదా బ్యాంకులు / ఇతర సంస్థల ద్వారా ఋణ సేకరణ పద్ధతి ద్వారా నిర్మాణము చేపట్టుటకు మరియు పై స్థలము భూ వినియోగ మార్పిడికి AP CRDA కు ప్రతిపాదనను పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయము కొరకు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.G1-146324/2017)

88/88 - దరఖాస్తుదారు శ్రీ వల్లూరి రవీంద్రనాధ్, తండ్రి.(లేటు) వల్లూరు పూర్ణచంద్రరావు తమ దరఖాస్తులో (బందరు రోడ్డు) మహాత్మాగాంధీ రోడ్డు లోని ఎన్.టి.ఎస్. నెం.116 పార్టు (పాతది), ఎన్.టి.ఎస్. నెం.1507 (కొత్తది), సర్వే నెం.24 పార్టు ప్రకారం రెవెన్యూ వార్డు నెం.11, బ్లాకు నెం.28, డోరు నెంబరు 40-1-51ఎ, 1బి, మహాత్మాగాంధీ రోడ్డు, విజయవాడలోని మొత్తం 5489.17 చ.మీ. లేక6565.20 చ.గజముల స్థలములో కొంత భాగము అనగా 766.16 చ.మీ. లేక 6565.20 చ. గజముల స్థలములో కొంత భాగం అనగా 766.16 చ.మీ. లేక 916.35 చ.గజముల మాస్టరు ప్లాను ప్రకారం వాణిజ్య వినియోగములో వున్నది. మిగిలిన స్థలము 4723.01 చ.మీ. లేక 5648.85 చ.గ. నివాస వినియోగములో వున్నది. కావున, అర్జీదారు మిగిలిన నివాస వినియోగములో వున్న స్థలమును నివాస వినియోగము నుండి వాణిజ్య ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై తెలియజేయునది సదరు స్థలము5489.17 చ.మీ. లేక 6565.20 చ.గజముల స్థలములో ఎన్.టి.ఎస్.నెం.116 పార్టు (పాతది), ఎన్.టి.ఎస్.నెం.1507 (కొత్తది), సర్వే నెం.24 వార్డు ప్రకారం రెవెన్యూ వార్డు నెం.11, బ్లాకు నెం.28, డోరు నెంబరు 40-1-51ఎ, 1బి, మహాత్మాగాంధీ రోడ్డు, విజయవాడలో వున్నది. సదరు స్థలమునకు దక్షిణం వైపున గల రోడ్డు వెడల్పు 100'-0" పడమర వైపు కొంత భాగం రోడ్డు వెడల్పు 40'-0" వున్నది. టౌన్ సర్వేయరు గారి రికార్డుల ప్రకారం సదరు స్థలము ప్రైవేటు స్థలముగా వున్నది.

జోనల్ డెవలప్‌మెంటు ప్లాను (ZDP) ప్రకారం సదరు స్థలము కొంత భాగం నివాస వినియోగ స్థలముగా మరియు కొంత భాగము మహాత్మాగాంధీ రోడ్డు వైపునకు వాణిజ్య వినియోగముగా మార్క్ చేయబడినది. సదరు స్థలమునకు దక్షిణం వైపు మహాత్మాగాంధీ రోడ్డు మరియు పడమర వైపు శేషసాయి కళ్యాణ మండపం రోడ్డుగా దారులు కలిగి వున్నవి. సదరు ప్రాంతం వాణిజ్య భవనాల అభివృద్ధి చెంది వున్నది. గతములో నివాస వినియోగ ఏరియాగా ఉపయోగించబడి వున్నది. సదరు స్థలము వాణిజ్య యోగ్యంగా చేయు అవకాశం వున్నది.

డి.23-04-2016 గల ప్రభుత్వము వారి ఉత్తర్వులు నెం.95 ఎం.ఏ & యు.డి డిపార్టుమెంటు వారు భూ వినియోగ మార్పిడి చేయు అధికారము ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఎ.పి. సి.ఆర్.డి.ఏ వారికి బదలాయించి యున్నారు.

కావున, దరఖాస్తులో మహాత్మాగాంధీ రోడ్డులోని ఎన్.టి.ఎస్. నెం.116 పార్టు (పాతది), ఎన్.టి.ఎస్.నెం.1507 (కొత్తది), సర్వే నెం.24 వార్డు ప్రకారం రెవెన్యూ వార్డు నెం.11, బ్లాకు నెం.28, డోరు నెంబరు 40-1-51ఏ, 1బి, మహాత్మాగాంధీ రోడ్డు, విజయవాడ లోని మొత్తం 5489.17 చ.మీ లేక 6565.29 చ.గజముల స్థలములో కొంత భాగం అనగా 766.16 చ.మీ లేక 916.35 చ.గజముల స్థలము మాస్టర్ ప్లాను ప్రకారం వాణిజ్య వినియోగములో వున్నది. మిగిలిన స్థలము 4723.01 చ.మీ లేక 5648.85 చ.గ. నివాస వినియోగములో స్థలమును నివాస వినియోగము నుండి వాణిజ్య ఉపయోగమునకు వినియోగ మార్పిడి చేయుటకు కమీషనరు, సి.ఆర్.డి.ఏ వారికి గౌరవ కౌన్సిల్ వారి తీర్మానమును పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయము కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G2-108530/2018)

89/89 - సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆపరేషన్, విజయవాడ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఎ.పి.లిమిటెడ్ వారు, పటమట ప్రాంతంలో స్క్యూ బ్రిడ్జి 33/11 KV సెక్షన్ సబ్ స్టేషన్ నుండి రామలింగేశ్వరనగర్, రాఘవనగర్, పటమట లంక, చంద్రబాబు నాయుడు కాలనీ, పోలీసు కాలనీ, పూర్ణచంద్రరావునగర్, సత్యనారాయణనగర్, కళానగర్, ఆశ్రమము రోడ్డు, సేవానికేతన్ రోడ్డు, మసీదు వీధి, నేతాజీ వీధి, జాషువా వీధి, గరికపాటి వారి వీధి, కన్నానగర్, రామకోటయ్య వీధి మొదలైన ఏరియాలకు విద్యుత్తు సరఫరా జరుగుచున్నదనియు సదరు ఏరియాలో బహుళ అంతస్తుల నిర్మాణము వలన విద్యుత్తు వినియోగము పెరుగుతున్నందున ప్రస్తుతము మరియు భవిష్యత్తులో విద్యుత్తు వినియోగములో ఇబ్బందులను అధిగమించుటకుగాను క్రొత్తగా ఒక 33/11KV సబ్ స్టేషన్‌ను రామలింగేశ్వరనగర్ ఏరియాలో ఏర్పాటు చేయవలసి వున్నదని తెలిపినారు. మరియు పై కారణాల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు క్రొత్తగా ఒక 33/11 KV సబ్ స్టేషన్‌ను రామలింగేశ్వరనగర్ ఏరియాలో ఏర్పాటు చేయుటకు విజయవాడ నగరపాలక సంస్థకు స్థలమును ఉచితముగా సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఎ.పి.లిమిటెడ్ వారికి ఇవ్వవలసినదిగా ఆదేశాలు జారీ చేసి యున్నారని వారి లేఖ No.SE/O/VJA/ADE/AAE/Tech/F/D.No.481/18, dt.23-02-2018 నందు తెలియజేసియున్నారు.

పై అంశములో టౌన్ సర్వేయరుగారు రికార్డుల ప్రకారం సబ్ స్టేషన్ నిర్మాణమునకు ప్రతిపాదిత స్థలము ఆర్.ఎస్.-43 నందు భాగము అయి ప్రభుత్వ భూమిగా కృష్ణానదిగా వున్నదనియు సదరు స్థలము విస్తీర్ణం లెక్కించగా 870.70 చ.గ. అయి వున్నదనియు తెలియజేసియున్నారు.

కావున, సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఎ.పి.లిమిటెడ్ వారికి 33/11KV క్రొత్త సబ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలము నందు ఇరిగేషన్ శాఖ అనుమతికి లోబడి నిర్మాణము చేయుటకు కౌన్సిల్ వారికి అభ్యంతరము లేదని తెలుపుచూ తీర్మానము చేయుటకు గౌరవ కౌన్సిల్ వారి ముందు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G2-109295/2018)

90/90 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అవుట్ డోర్ ప్రకటనల పన్ను ద్వారా పెచ్చు ఆదాయం పొందుటకుగాను ప్రైవేటు సంస్థలకు ప్రకటనల పన్ను వసూలు చేసుకొను హక్కును 2002 సంవత్సరము నుండి టెండర్-కమ్-బహిరంగ వేలము ద్వారా కేటాయించబడుచున్నది.

ప్రభుత్వం వారి ప్రకటనల పన్ను విధానం ఇంకనూ ఆమోదం పొంది యుండలేదు. మరియు స్ట్రీట్ ఫర్నిచర్ (విజయవాడ నగరమునకు ప్రకటనలపై మాస్టర్ ప్లాన్ రూపొందించుట) టెండర్స్ ప్రక్రియ మొదలగుటకు కొంత సమయము పట్టును.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.86/294, ది.13-12-2017 నందు ది.01-10-2017 నుండి ది.31-03-2018 నెలకు Rs.1,13,85,528/-లు చొప్పున మొత్తము రూ.6,83,13,168/-లకు M/s.ప్రకాష్ ఆర్ట్స్ కాంట్రాక్టు పొడిగించడమైనది. మరియు సదరు టెండరు కాల వ్యవధి ముగిసినది. నగరములోని ప్రకటనల పన్నుపై సర్కిల్ వారీగా కొత్త టెండర్లు ది.01-11-2016న ఆహ్వానించడమైనది. కానీ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సదరు టెండరు బాక్సును తెరిచియుండలేదు.

కావున, ఆఫ్సెట్ వాల్యూ ప్రకారం M/s.ప్రకాష్ ఆర్ట్స్ కాంట్రాక్టు కాలపరిమితి ది.01-04-2018 నుండి ది.31-05-2018 వరకు రూ.2,27,71,056/-లపై 11% పెంపుదల చేయుచూ రూ.2,52,75,872/-లు చెల్లించు పద్ధతిపై కాంట్రాక్టు పొడిగింపుపై ఆఫీసు వారు తీసుకున్న నిర్ణయమును ఆమోదించవలసినదిగా కోరుతూ కౌన్సిల్ వారి ముందు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G1-163030/10)

91/91 - దరఖాస్తుదారు శ్రీ కన్నిగంటి మదన్ మోహన్, తండ్రి. (లేటు) రెడ్డమ్మ చౌదరి 2) శ్రీ కన్నిగంటి వెంకటేశ్వర బాబు, తండ్రి.(లేటు) రెడ్డమ్మ చౌదరి 3) శ్రీ కన్నిగంటి శ్యామసుందర్, తండ్రి. (లేటు) రెడ్డమ్మ చౌదరి 4) శ్రీ కన్నిగంటి కృష్ణ తండ్రి. (లేటు) రెడ్డమ్మ చౌదరి 5) శ్రీమతి పావులూరి సరస్వతి, భర్త. శ్రీ పావులూరి మురళీధర్ నాయుడు 6) శ్రీమతి వడ్లమూడి సీత, భర్త. శ్రీ వడ్లమూడి వెంకటేశ్వర బాబు 7) శ్రీమతి తూమాటి పద్మ, భర్త.శ్రీ తూమాటి శ్రీనివాస మోహన్ 8) శ్రీమతి మల్లెల పార్వతి, భర్త.శ్రీ హరీంద్రనాధ చౌదరి 9) శ్రీ కాట్రగడ్డ లక్ష్మీదేవి, భర్త.శ్రీ కాట్రగడ్డ ఆనంద కుమార్ తమ దరఖాస్తులో పటమటలో పంట కాలువ రోడ్డు (కృష్ణవేణి కాలేజి రోడ్డు) లోని ఆర్.ఎస్. నెం.66/2బి ప్రకారం రెవెన్యూ వార్డు నెం.18, సమీప డోరు నెంబరు 67-1-21/1, పటమట, విజయవాడ లోని మొత్తం 2721.64 చ.మీ. లేక 3255.16 చ.గజముల స్థలములో మాస్టరు ప్లాను ప్రకారం నివాస వినియోగములో వున్నది. కావున, అర్జీదారు నివాస వినియోగములో వున్న స్థలమును వాణిజ్య ఉపయోగమునకు భూ వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై తెలియజేయునది సదరు మొత్తం 2721.64 చ.మీ. లేక 3255.16 చ.గజముల స్థలము ఆర్.ఎస్.నెం.66/2బి ప్రకారం రెవెన్యూ వార్డు నెం.18, సమీప డోరు నెంబరు 67-1-21/1, పటమట, విజయవాడలో వున్నది. సదరు స్థలమునకు పడమర వైపున గల పంటకాలువ రోడ్డు (కృష్ణవేణి కాలేజి రోడ్డు) వెడల్పు 79'-0" మరియు 75'-0"గా వున్నది. టౌన్ సర్వేయరు గారి రికార్డుల ప్రకారం సదరు స్థలము ప్రైవేటు స్థలముగా వున్నది.

జోనల్ డెవలప్‌మెంటు ప్లాను (ZDP) ప్రకారం సదరు స్థలము నివాస వినియోగ స్థలముగా మార్కు చేయబడినది. సదరు స్థలమునకు పడమర వైపున పంట కాలువ రోడ్డు (కృష్ణవేణి కాలేజి రోడ్డు) దక్షిణం వైపు 9'-0" దారి కలిగి వున్నవి. సదరు ప్రాంతము వాణిజ్య భవనాల నిర్మాణములో అభివృద్ధి చెంది వున్నది. గతములో నివాస వినియోగ ఏరియాగా ఉపయోగించబడి వున్నది. సదరు స్థలము వాణిజ్య యోగ్యంగా చేయు అవకాశం వున్నది.

ది.23-04-2016 గల ప్రభుత్వం వారి ఉత్తర్వులు నెం.95 ఎం.ఏ & యు.డి డిపార్టుమెంటు వారు భూ వినియోగ మార్పిడి చేయు అధికారము ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఎ.పి. సి.ఆర్.డి.ఏ వారికి బదలాయించి యున్నారు.

కావున, దరఖాస్తులో పంటకాలువ రోడ్డు (కృష్ణవేణి కాలేజి రోడ్డు) లోని ఆర్.ఎస్.నెం.66/2బి ప్రకారం రెవెన్యూ వార్డు నెం.18, సమీప డోరు నెంబరు 67-1-21/1, పటమట, విజయవాడ లోని మొత్తం 2721.64 చ.మీ లేక 3255.16 చ.గజముల నివాస వినియోగములో వున్న స్థలమును నివాస వినియోగము నుండి వాణిజ్య ఉపయోగమునకు వినియోగ మార్పిడి చేయుటకు ఖాళీ స్థలము పన్ను బకాయి చెల్లింపు షరతుపై కమీషనరు, సి.ఆర్.డి.ఏ వారికి పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయము కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G2-107395/2018)

92/92 - విజయవాడ పోలీసు కమీషనరు శ్రీ డి.గౌతమ్ సవాంగ్, ఐ.పి.ఎస్. గారు భవానీపురంలో పోలీస్ స్టేషన్ నిర్మాణము చేయుట కొరకు హౌసింగ్ బోర్డు, ఫేజు-III భవానీపురంలో గల ఆమోదిత ఎల్.పి.నెం.4/2003/VGTMUDA లో గల 400.00 చ.గ. స్థలమును కేటాయించవలసినదిగా వారి లేఖ నెం.C.No.2452-II/B4/2011, dt.16-11-2017 ద్వారా కోరియున్నారు. మరియు ఛైర్మన్, ఎ.పి. పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ వారు రూ.1.40 కోట్లు పోలీస్ స్టేషన్ నిర్మాణము కొరకు కేటాయించినట్లుగా తెలియజేయుచూ సదరు స్థలము బైపాస్ రోడ్డుకు ఆనుకొని అనగా సితార జంక్షన్ నుండి గొల్లపూడి "Y" జంక్షన్‌కు పోవు మార్గములో కలదనియు పోలీస్ స్టేషన్ నిర్మాణమునకు అనువైన స్థలమని తెలియజేయుచూ సదరు 400.00 చ.గ. స్థలమును కేటాయించవలసినదిగా కోరియున్నారు.

శ్రీ యేదుపాటి రామయ్య, 28వ డివిజను కార్పోరేటరు గారు తమ డివిజను పరిధిలో విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా నిర్మితమైన కమ్యూనిటీ హాలులో "పోలీస్ స్టేషన్"ను నిర్వహిస్తున్నారనియు, ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీ కె.నాగూల్ మీరా గారు సూచన మేరకు హౌసింగ్ బోర్డు కాలనీ నందు పోలీస్ స్టేషన్ నిర్మాణమునకు అవసరమగు స్థలమును కేటాయించవలసినదిగా కోరియున్నారు.

పై అంశమును పరిశీలించగా విజయవాడ పోలీస్ కమీషనరు గారు కోరిన స్థలము ఆమోదిత లే-అవుట్ ఓపెన్ స్పేస్‌లో కలదని మరియు G.O.Ms.No.72 MA&UD, dt.20-02-2002 ప్రకారం మరియు గౌరవ సుప్రీమ్ కోర్టు, హై కోర్టు వారి ఆదేశముల ప్రకారం లే-అవుట్ ఓపెన్ స్పేస్ కొరకు నిర్దేశించిన స్థలమును పార్కులు, ఆట స్థలములు, పట్టణ అటవీ ప్రాంతము, పర్యావరణ పరిరక్షణ కొరకు కేటాయించవలసినదిగా ఆదేశములు జారీచేసి యున్నారు.

సర్వేయరు గారి రిమార్కుల ప్రకారం రివైజ్డు L.P.No.166/1981 నందు 400 చ.గ. ఖాళీ స్థలమై వున్నది. విజయవాడ-1 నందు గల గాంధీజీ మునిసిపల్ స్కూలు వద్ద గల పోలీసు స్టేషన్ నందలి రోడ్డును ఆనుకొని యున్న ఖాళీ స్థలము షుమారు 900 చ.గ. స్థలమును పార్కింగ్ దృష్ట్యా నగరపాలక సంస్థకు అవసరమై ఉన్నందున సదరు స్థలము పార్కింగు కొరకు నగరపాలక సంస్థ వారు వినియోగించుకొను షరతులతో భవానీపురం నందు ప్రజల సౌకర్యార్థం Community policing in a community structure concept (సమాజ నిర్మాణ ఆకృతిలో కమ్యూనిటీ విధానం) నిర్వహించుటకు అవసరమై ఉన్నందున షుమారు 400 చ.గ. స్థలమును కేటాయించుటకు అనుమతి కొరకు గౌరవ కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది.

(Rc.G1-144458/2017)

93/93 - దరఖాస్తుదారు M/s. శ్రీలక్ష్మి ఎంటర్ప్రైజెస్ యొక్క మేనేజింగ్ డైరెక్టర్ 1) శ్రీమతి దేవినేని అపర్ణ, భర్త. శ్రీబాజీ ప్రసాద్ 2) శ్రీ దేవినేని చంద్రశేఖర్, తండ్రి శ్రీ బాజీ ప్రసాద్ 3) శ్రీ దేవినేని వినయ్, తండ్రి. శ్రీ బాజీ ప్రసాద్ తమ దరఖాస్తులో గుణదల లోని కుమ్మరి బజారులో సర్వే నెం.282/4A, డోరు నెం.48-8-11/5, 48-9-5/1 to 48-9-5/4 లోని మొత్తం 4922.45 చ.మీ. లేక 5887.20 చ.గజముల స్థలమును పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ వినియోగము నుండి వాణిజ్య ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై తెలియజేయునది సదరు స్థలము మొత్తము 4922.45 చ.మీ. లేక 5887.20 చ.గజముల స్థలము సర్వే నెం.282/4A, డోరు నెం.48-8-11/5, 48-9-5/1 to 48-9-5/4 లోని గుణదలలో వున్నది. సదరు స్థలమునకు పడమర వైపున గల రోడ్డు వెడల్పు 40'-0" అయి వున్నది. సదరు రోడ్డు మాస్టర్ ప్లాన్ ప్రకారం ZDP రోడ్డుగా వున్నది. టౌన్ సర్వేయరు గారి రిమార్కుల ప్రకారం సదరు స్థలము సర్వే నెం.282/4A, 5Aలో భాగము అయి మొత్తము స్థలము 4922.45 చ.మీ. లేక 5887.20 చ.గ ప్రైవేటు స్థలముగా సర్వే రికార్డుల యందు వున్నదనియు మరియు సదరు స్థలము నందు ఏ విధమైన ప్రభుత్వ భూమి ఆక్రమణ లేదనియు మరియు అర్జీదారు ప్లానులో చూపిన కొలతలు ప్రకారం భూమిపై కొలతలు సరిపోయినవని తెలియజేసియున్నారు.

జోనల్ డెవలప్మెంటు ప్లాను (ZDP) ప్రకారం సదరు స్థలము పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ స్థలముగా మార్క్ చేయబడినది మరియు సదరు స్థలమునకు పడమర వైపున గల రోడ్డు వెడల్పు 40'-0" అయి వున్నది. సదరు రోడ్డు స్థలమునకు దారి కలిగి వున్నది. సదరు వాణిజ్య భవనాల నిర్మాణములో అభివృద్ధి చెంది వున్నది. ప్రస్తుతము సదరు స్థలము పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ ఏరియాగా ఉపయోగించబడి వున్నది. సదరు స్థలము వాణిజ్య యోగ్యంగా చేయు అవకాశం వున్నది.

ది.23-4-16 గల ప్రభుత్వం వారి ఉత్తర్వుల నెం.95 ఎం.ఏ&యు.డి డిపార్టుమెంటు వారు భూ వినియోగ మార్పిడి చేయు అధికారము, ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఎ.పి. సి.ఆర్.డి.ఏ వారికి బదలాయించి యున్నారు.

కావున, దరఖాస్తులో గుణదలలోని కుమ్మరి బజార్ లో సర్వే నెం.282/4A, డోరు నెంబరు 48-8-11/5, 48-9-5/1 to 48-9-5/4 లోని మొత్తం 4922.45 చ.మీ. లేక 5887.20 చ.గజముల స్థలమును పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ వినియోగము నుండి వాణిజ్య ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయుటకు ఖాళీ స్థలము పన్ను చెల్లించు షరతుపై కమీషనరు, సి.ఆర్.డి.ఏ వారికి పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయము కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G2-146081/2017)

94/94 - దరఖాస్తుదారు 1) శ్రీ రావిపాటి దాసుబాబు, తండ్రి.(లేటు) వెంకటేశ్వరరావు 2) శ్రీ మద్దిపాటి శ్రీ సత్య సూర్య వెంకట సుబ్బారావు, తండ్రి. శ్రీ (లేటు) శ్రీరామమూర్తి 3) శ్రీ బలిజేపల్లి శ్రీనివాస్, తండ్రి. శ్రీ శివ రామయ్య 4) శ్రీ చిలకపూడి హనుమంతరావు, తండ్రి.వెంకటేశ్వరరావు తమ దరఖాస్తులో గాంధీనగర్లోని పి.వి. రాజు వీధిలో ఎన్.టి.ఎన్. నెం..2948, డోరు నెం.24-5-7, శారదా కాలేజి, విజయవాడ లోని మొత్తం 418.04 చ.మీ. లేక 495.63 చ.గజముల స్థలమును పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ వినియోగము నుండి నివాస ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై తెలియజేయునది సదరు స్థలము మొత్తము 418.04 చ.మీ. లేక 495.63 చ.గజముల స్థలము కొత్త సర్వే ప్రకారం రెవెన్యూ వార్డు నెం.8, బ్లాకు నెం.46, ఎన్.టి.ఎస్. నెం.2948, డోరు నెం.24-5-7, శారదా కాలేజి, గాంధీనగర్, విజయవాడలో వున్నది. సదరు స్థలమునకు దక్షిణం వైపున గల రోడ్డు వెడల్పు 31'-0", పడమర వైపు రోడ్డు వెడల్పు 30'-0" మరియు తూర్పు వైపు 5'-0" పాసేజ్ అయి వున్నది. సదరు రోడ్డు మాస్టర్ ప్లాన్ ప్రకారం ZDP రోడ్డుగా వున్నది. టౌన్ సర్వేయరు గారి రిమార్కుల ప్రకారం సదరు స్థలము ఎన్.టి.ఎస్.నెం.2948లో భాగము అయి మొత్తము 418.04 చ.మీ. లేక 495.63 చ.గజముల స్థలము ప్రైవేటు స్థలముగా సర్వే రికార్డుల యందు వున్నదనియు మరియు సదరు స్థలము నందు ఏ విధమైన ప్రభుత్వ భూమి ఆక్రమణ లేదనియు మరియు అర్జీదారు ప్లానులో చూపిన కొలతలు ప్రకారం భూమిపై కొలతలు సరిపోయినవని తెలియజేసి యున్నారు.

జోనల్ డెవలప్మెంటు ప్లాను (ZDP) ప్రకారం సదరు స్థలము పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ స్థలముగా మార్క్ చేయబడినది మరియు సదరు స్థలమునకు దక్షిణం వైపున గల రోడ్డు వెడల్పు 31'-0", పడమర వైపు రోడ్డు వెడల్పు 30'-0" మరియు తూర్పు వైపు 5'-0" పాసేజ్ అయి వున్నది. సదరు స్థలమునకు దారి కలిగి వున్నది. సదరు ప్రాంతము నివాస భవనాల నిర్మాణములో అభివృద్ధి చెంది వున్నది. గతములో పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ ఏరియాగా ఉపయోగించబడి వున్నది. సదరు స్థలము నివాస యోగ్యంగా చేయు అవకాశం వున్నది.

ది.23-4-16 గల ప్రభుత్వం వారి ఉత్తర్వులు నెం.95 ఎం.ఏ&యు.డి డిపార్టుమెంటు వారు భూ వినియోగ మార్పిడి చేయు అధికారము, ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఎ.పి. సి.ఆర్.డి.ఏ వారికి బదలాయించి యున్నారు.

కావున, దరఖాస్తులో గాంధీనగర్లోని పి.వి.రాజు వీధిలో ఎన్.టి.ఎస్. నెం.713 మరియు కొత్త సర్వే ప్రకారం రెవెన్యూ వార్డు నెం.8, బ్లాకు నెం.46, ఎన్.టి.ఎస్. నెం.2948, డోరు నెం.24-5-7, శారదా కాలేజి, విజయవాడ లోని మొత్తం 418.04 చ.మీ. లేక 495.63 చ.గజముల స్థలమును పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ వినియోగము నుండి నివాస ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయుటకు ఖాళీ స్థలము పన్ను చెల్లించు షరతుపై కమీషనరు, సి.ఆర్.డి.ఏ వారికి పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయము కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G1-137582/2017)

95/95 - శ్రీ డి.ఉమా మహేశ్వరరావు, నీటి పారుదల శాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్ వారి లేఖ నెం.744/J3/2015, ది.28-07-2015 లో ఏషియన్ గేమ్స్ నందు విలువిద్యలో కాంస్య పతకము సాధించిన కుమారి జ్యోతి సురేఖ గారు బృందావన్ కాలనీలో 500.00 చ.గ. ఖాళీ నివేశన స్థలమును కేటాయించవలసినదిగా కోరినారని సదరు అర్జీని పరిశీలించి తగు చర్య తీసుకోవలసినదిగా కోరినారు.

అందుపై శ్రీ జ్యోతి సురేఖ గారు వాసవీ నగర్ కాలనీ, 9వ డివిజను, అక్కినేని కుటుంబరావు పార్కు ప్రక్కన గల స్థలములో కేటాయించవలసినదిగా వారి అర్జీలో ది.21-2-2017 కోరియున్నారు.

అర్జున్ అవార్డు గ్రహీత శ్రీ జ్యోతి సురేఖ గారు కోరిన స్థలము పటమట గ్రామము ఎల్.పి. నెంబరు 318/78 నందలి ఖాళీ స్థలముగా ఓపెన్ స్పేస్ అయి వున్నదని టౌన్ సర్వేయరు గారు తెలియజేసియున్నారు.

G.O.Ms.No.72 MA, dt.20- 02-2002 ప్రకారము రిజర్వుడు ఓపెన్ స్పేస్‌లను ఇతర ఉద్దేశ్యములకు కేటాయించరాదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఆదేశించి వున్నారు.

కావున, కుమారి శ్రీ జ్యోతి సురేఖ గారికి 500 చ.గ. స్థలమును కేటాయించు విషయమై తగు నిర్ణయము తీసుకొను నిమిత్తము కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది.
(Rc.G7-112611/2017)

96/96 - విజయవాడ నగరము నందలి కాలువ ఒడ్డున నివసించు వారిని మరియు రోడ్డును వెడల్పు చేసినప్పుడు గృహములను కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయముగా జక్కంపూడి కాలనీ నందు విజయవాడ నగరపాలక సంస్థ ఇళ్ళను నిర్మాణము చేసి సదరు నివాసితులకు ఇళ్ళను కేటాయింపు చేసినది.

సదరు జక్కంపూడి కాలనీ నివాసితులకు నిర్మించి కేటాయింపు చేసిన ఇళ్ళు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోనికి రాదు. సదరు ప్రాంతము జక్కంపూడి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్నది. కావున, అక్కడ పారిశుధ్య పనివారల పోస్టులు లేనందున అక్కడ కేటాయింపు చేసిన 8,000 గృహములలో షుమారుగా 40,000 మంది జనాభా నివసించుచున్నందున సదరు గృహవాసులు నివసించు ప్రదేశములో రోడ్లు ఊడ్చుట, పారిశుధ్య నిర్వహణ, ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించుట మొదలగు కార్యక్రమములను నిర్వహించుటకు పారిశుధ్య కార్మికులు అవసరమైనందున విజయవాడ నగరములోని వివిధ శానిటరీ డివిజన్ల నుండి డిప్యుటేషన్‌పై 24 మంది వర్కర్లను మరియు సర్కిల్-1 పరిధిలో గల 32 మంది సిల్టు వర్కర్ల ద్వారా గత 5 సంవత్సరముల నుండి పారిశుధ్య కార్యక్రమములు నిర్వహింపబడుచున్నవి.

జక్కంపూడి కాలనీ నందు పారిశుధ్య కార్యక్రమములు నిర్వహణ గురించి డిప్యుటేషన్‌పై వర్కర్లను పని చేయించుట వలన వివిధ డివిజన్ల యందు పారిశుధ్య నిర్వహణ మరియు కాలువలు పూడిక తీయు కార్యక్రమములకు తీవ్రమైన ఆటంకము కలుగుటయే కాక సిల్ట్ తీయుట లేదు అనే విషయముపై ఎక్కువ ఫిర్యాదులు నగరపాలక సంస్థకు అందుచున్నవి.

కావున, అక్కడ ఉన్న జనాభా ప్రాతిపదికన మరియు రోడ్ల విస్తీర్ణమునకు అనుగుణంగా 40 మంది పారిశుధ్య కార్మికులు మరియు 1 శానిటరీ మేస్త్రీ అవసరమై ఉన్నది.

కావున, సదరు పారిశుధ్య పని నిమిత్తముగా ఒక సంవత్సర కాలమునకు గాను 40 మంది పారిశుధ్య కార్మికులు మరియు 1 శానిటరీ మేస్త్రీని కలుపుకొని మొత్తము 41 మందికి ప్రస్తుతం DWCUA/CMEY వర్కర్లకు చెల్లించుచున్న విధముగా అనగా ఒక నెలకు ఒక వర్కరునకు రూ.11,000/-లు మరియు ESI @ 4.75% మరియు EPF 13.16% చొప్పున మరియు కాంట్రాక్టర్ కమిషన్ 5% ప్రొవిజన్ చూపగా ఒక నెలకు అయ్యే వ్యయము రూ.5,54,333/-లు.

కావున, సదరు జక్కంపూడి కాలనీ నందు 41 మంది పనివారలను ఒక సంవత్సరము పాటు తీసుకొనుటకు సదరు మొత్తమును నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి మంజూరు చేయుటకు మరియు 41 మందిని e-procurement పద్ధతిపై టెండర్లను పిలుచుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F2-107785/2018)

97/97 - శ్రీ కావటి దామోదరరావు, 15వ డివిజను కార్పోరేటరు గారు వారి యొక్క ప్రతిపాదన నందు 15వ డివిజను నందు గల 7వ క్రాస్ రోడ్డు అనగా డోరు నెం.41-30-1 నుండి గల రోడ్డుకు స్వాతంత్ర్య సమరయోధుడైనటువంటి "చంద్ర శేఖర్ ఆజాద్" రోడ్డుగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించి యున్నారు.

సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ ఆఫీసు వారి రిమార్కులలో కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా ట్రాఫిక్ & స్పోర్ట్స్ కమిటీ తీర్మానము నెం.36, తేది.05-06-2017 నందు తీర్మానించియున్నారు.

టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ గారి రిమార్కుల నందు డోరు నెం.41-30-1 నుండి గల రోడ్డుకు "చంద్ర శేఖర్ ఆజాద్" రోడ్డుగా నామకరణం చేయుటకు సంబంధిత వీధి ప్రజలు ఆమోదం తెలిపియున్నారని రిమార్కులు యిచ్చియున్నారు.

కనుక, ప్రతిపాదిత 15వ డివిజను నందు గల 7వ క్రాస్ రోడ్డు అనగా డోరు నెం. 41-30-1 నుండి గల రోడ్డుకు స్వాతంత్ర్య సమరయోధుడైనటువంటి "చంద్ర శేఖర్ ఆజాద్" రోడ్డుగా నామకరణం చేయు విషయంలో కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(G5-122808/2017)

98/98 - శ్రీమతి కె.దుర్గాభవాని, 51వ డివిజను కార్పోరేటరు గారు వారి యొక్క ప్రతిపాదన నందు 51వ డివిజను నందు గల న్యూ అయోధ్యానగర్ లోని 5వ లైనుకు ఆ వీధి ప్రజల కోరిక మేరకు "పసుపులేటి వారి వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించి యున్నారు.

ట్రాఫిక్ & స్పోర్ట్స్ కమిటీ తీర్మానము నెం.33, తేది.05-06-2017 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ ఆఫీసు వారి రిమార్కులతో కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ గారి రిమార్కుల నందు ప్రస్తుతము న్యూ అయోధ్యానగర్ లోని 5వ లైను డోరు నెం.20-8/2-9 నుండి 20-8/2-19B రోడ్డునకు ఎటువంటి పేరు నమోదు కాబడి వుండలేదనియు మరియు సదరు వీధిలో గల నివాసితులు ఆ రోడ్డునకు "పసుపులేటి వారి వీధి" గా నామకరణం చేయుటకు ఆమోదం తెలిపియున్నారని రిమార్కులు యిచ్చి యున్నారు.

కనుక, ప్రతిపాదిత 51వ డివిజను నందు గల న్యూ అయోధ్యానగర్ లోని 5వ లైను డోరు నెం.20-8/2-9 నుండి 20-8/2-19B రోడ్డునకు ఆ వీధి ప్రజల కోరిక మేరకు "పసుపులేటి వారి వీధి" గా నామకరణం చేయు విషయములో కౌన్సిల్ వారి ఆమోదం కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G5-122825/2017)

99/99 - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులైన శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ది.14-10-2017న విజయవాడ నగర ఆకస్మిక పర్యటన సందర్భముగా ప్రజల అభీష్టము మరియు ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు 5వ డివిజనులోని హిందూ మరియు క్రిస్టియన్ స్మశానవాటికలో దహన సంస్కారములు నిర్వహించుకొను వారికి ఎలక్ట్రికల్ క్రిమిటోరియం ఏర్పాటు చేయమని ఆదేశించియున్నారు. దీని నిర్మాణము కొరకు ఎలక్ట్రికల్ క్రిమిటోరియం ఏర్పాటు చేయమని ఆదేశించియున్నారు. దీని నిర్మాణము కొరకు ఎలక్ట్రికల్ మరియు సివిల్ పనులు అవసరమై వున్నవి.

ఇందు నిమిత్తం అనుభవజ్ఞులైన కంపెనీల నుండి కొటేషన్లు మరియు 2017-18 సంవత్సరపు యస్.యస్.ఆర్. రేట్లతో ఈ క్రింది విధముగా అంచనాలు తయారు చేయబడినవి.

| వరుస నెం. | పని వివరము | అంచనా విలువ (రూ.లక్షలలో) |
|---|---|---|
| **ఎలక్ట్రికల్ మరియు మెకానికల్ పనులు:** | | |
| 1 | ఎలక్ట్రికల్ ఫర్నేస్, స్క్రబ్బర్, 30 మీటర్ల చిమ్నీ ఏర్పాటు చేయుటకు | 52.76 |
| 2 | 125 కె.వి. జనరేటరు, ఎలక్ట్రికల్ ప్యానెల్ బోర్డు, మోటర్లు, కేబుల్, సి.సి. బెడ్ మరియు ఇతర పరికరముల కొనుగోలు కొరకు | 32.32 |
| **సివిల్ పనులు:** | | |
| 3 | భవన నిర్మాణము కొరకు | 18.56 |
| 4 | వాచ్‌మెన్ రూమ్, ప్రార్ధనా మందిరము మరియు సిమెంటు రోడ్ల కొరకు | 16.25 |
| **మొత్తము అంచనా విలువ (రూ.లక్షలలో)** | | **119.89** |

పై పనుల అంచనా మొత్తము రూ.119.89 లక్షలు గౌరవ ముఖ్యమంత్రివర్యుల హామీ నిధుల నుండి మంజూరు కోరుతూ లేఖ No.Rc.E11-146715/2017, dt.15-11-2017 ద్వారా ప్రభుత్వం వారిని కోరడమైనది.

గౌరవ ముఖ్యమంత్రివర్యుల ఆదేశములు అమలు జరుపుటలో ఆలస్యమును నివారించుటకు పై పనులను చేపట్టుటకు e-ప్రొక్యూర్‌మెంటు పద్ధతి ద్వారా టెండర్లు పిలువబడినవి.

కావున, 5వ డివిజను మాచవరం లోని హిందూ స్మశానవాటికలో ఎలక్ట్రికల్ క్రిమేషన్ ప్లాంటు ఏర్పాటు చేయుటకు అనుమతిని కోరుచూ సదరు మొత్తము రూ.119.89 లక్షలు గౌరవ ముఖ్యమంత్రివర్యుల హామీ ద్వారా విడుదల కాబడు ప్రభుత్వ నిధుల నుండి లేదా కార్పోరేషన్ జనరల్ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జరూరుగా భావించి టెండర్లు పిలచిన కమీషనరుగారి ముందస్తు చర్యను ర్యాటిఫికేషను నిమిత్తం కౌన్సిల్‌వారి ముందు ఉంచడమైనది.

(Rc.E11-146715/2017)

100/100 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వున్న విద్యాధరపురం ఆరోగ్య కేంద్రం మరియు కృష్ణలంక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు దంత వైద్య చికిత్స సౌకర్యము అందించుటకుగాను ఇద్దరు దంత వైద్య అర్హత కలిగిన (BDS/MDS) మరియు అనుభవము కలిగిన డాక్టర్ల నియామకం అవసరమై ఉన్నది. కావున, ఇద్దరు డెంటల్ సర్జన్లను ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు పద్ధతిపై నెలకు రూ.18,000/- ఆనరోరియం చెల్లించుటకుగాను ది.27-08-2017న ఈనాడు దినపత్రిక నందు దంత వైద్యుల అవసరము నిమిత్తమై ఇచ్చినటువంటి పేపర్ ప్రకటన అనుసరించి ఎంపిక కాబడిన దంత వైద్యులలో మెరిట్ ప్రాతిపదికపై ఇద్దరు దంత వైద్యులను ఎంపిక చేసుకొని పై తెలిపిన రెండు ఆరోగ్య కేంద్రాలలో నియమించుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F1-108726/2017)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.215, తేది.13-12-2017 నందు వాయిదా వేయడమైనది)

101/101 - సూపరింటెండెంటు ఇంజనీరు, ఆపరేషన్, విజయవాడ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఎ.పి.లిమిటెడ్ వారు, లారీ స్టాండు, భవానీపురం ఏరియాలో బహుళ అంతస్తుల నిర్మాణములు చేపట్టుచున్నందున విద్యుత్తు సరఫరా విస్తృతముగా ఏర్పాటు చేయవలసి వున్నది. ప్రస్తుతం సదరు ఏరియాకి 33/11 KV భవానీపురం సబ్ స్టేషన్ మరియు 33/11 KV రామరాజ్య నగర్ సబ్-స్టేషన్ల నుండి విద్యుత్ సరఫరా జరుగుచున్నదనియు కానీ ఆయా ఏరియాలలోనే ఇప్పటికే ఎక్కువగా విద్యుత్ వినియోగము జరుగుచున్నదనియు, విద్యుత్ వినియోగదారులు చాలా ఇబ్బందులకు గురి అగుచున్నారనియు తెలియజేసియున్నారు. ప్రస్తుతం సదరు ఏరియాలో కొత్త కనెక్షన్ల కొరకు వినియోగదారుడు ఈ-సేవ ద్వారా ఎక్కువ అర్జీలను దాఖలుపరచి యున్నారనియు, సదరు వినియోగదారులకు ప్రస్తుతం ఉన్న సబ్-స్టేషన్ ద్వారా కనెక్షన్లను యిచ్చుటకు అవకాశం లేదని తెలియజేసియున్నారు.

కావున, సదరు ఏరియాలో విద్యుత్ వినియోగము పెరుగుచున్నందున ప్రస్తుతం మరియు భవిష్యత్తులో విద్యుత్ వినియోగములో యిబ్బందులను అధిగమించుటకుగాను క్రొత్తగా ఒక 33/11 KV సబ్-స్టేషన్‌ను, లారీస్టాండు, భవానీపురం ఏరియాలో ఏర్పాటు చేయవలసియున్నది.

పై కారణాల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు విజయవాడ నగరపాలక సంస్థకు క్రొత్తగా 33/11 KV సబ్-స్టేషన్‌ను, లారీస్టాండు, భవానీపురం ఏరియాలో ఏర్పాటు చేయుటకు స్థలమును ఉచితముగా సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఎ.పి. లిమిటెడ్ వారికి యివ్వవలసినదిగా ఆదేశాలు జారీ చేసియున్నారని వారి లేఖ నెం.SE/O/VJA/ADE/AAE7/Tech/D.No.231, dt.29-01-2018 నందు తెలియజేసియున్నారు. మరియు విజయవాడ గౌరవ పశ్చిమ శాసన సభ్యులు 33/11 KV సబ్-స్టేషన్‌ను, లారీస్టాండు, భవానీపురం ఏరియాలో నిర్మించుటకు సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఎ.పి. లిమిటెడ్ వారికి 33/11 KV సబ్-స్టేషన్ ఏర్పాటు చేయుటకు 30 x 20 చ.మీ. స్థలమును కేటాయించవలసినదిగా కోరియున్నారు.

కావున, సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఎ.పి. లిమిటెడ్ వారికి 33/11 KV సబ్-స్టేషన్ ఏర్పాటు చేయుటకు 30 x 20 చ.మీ. స్థలమును లారీస్టాండు, భవానీపురం ఏరియాలో కేటాయించవలసినదిగా కోరియున్నారు.

పై అంశములో టౌన్ సర్వేయరుగారు రికార్డుల ప్రకారం సదరు లారీ స్టాండు స్థలము మొత్తమునకు ప్రవేశ ద్వారము సదరు ప్రతిపాదిత నిర్మాణ స్థలము ఉన్నందున లారీ స్టాండు ఉత్తరం వైపు హద్దు కాంపౌండు వాల్ నుండి 33/11 KV సబ్-స్టేషన్ నిర్మాణమునకు కేటాయించబడిన స్థలముగా తెలియజేసియున్నారు.

కావున, సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఎ.పి. లిమిటెడ్ వారికి 33/11 KV క్రొత్త సబ్-స్టేషన్ ఏర్పాటు చేయుటకు 30 x 20 చ.మీ. స్థలమును లారీస్టాండు, భవానీపురం ఏరియాలో ఉత్తరం వైపు హద్దు కాంపౌండు వాల్ నుండి కేటాయించు విషయములో గౌరవ కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G1-105230/18)

102/102 - విజయవాడ నగరపాలక సంస్థ నందు గల పద్మావతి ఘాట్ నందు ఫుడ్ కోర్టు నిర్మాణము, నిర్వహణ చేయుటకు మరియు వినోదభరితమైన కార్యక్రమములు అనగా పడవ షికారు, పిల్లల ఆట స్థలము, కాలి నడక దారి, ల్యాండ్ స్కేపింగ్, LED తెర ఏర్పాటు చేయుటకుగాను ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారము EOI పిలవడం జరిగినది.

ఈ పని యొక్క పరిధి ఈ క్రింది విధముగా ఉన్నవి:

1) ఆపరేటరు ఫుడ్ కోర్టు నిర్మాణము, నిర్వహణ, మార్కెటింగ్ మరియు మానేజ్ చేయుట మరియు పడవ షికారు, పిల్లల ఆట స్థలము, నది వెంబడి కాలినడక దారి, ల్యాండ్ స్కేపింగ్, LED తెర ఏర్పాటు చేయుట.
2) అగ్రిమెంటు కాలపరిమితి 5 ఏళ్ళు పూర్తి అయిన పిదప మొత్తము ప్రాజెక్టు క్రింద చేపట్టిన కట్టడములు, పరికరములు వగైరా విజయవాడ నగరపాలక సంస్థకు అప్పగించుట మరియు ఆపరేటర్ కోరితే మరో 2 సంవత్సరములు అగ్రిమెంటు కాలపరిమితిని అతని సేవలు సంతృప్తికరముగా ఉన్న యెడల కౌన్సిల్ వారి అనుమతితో పొడిగించబడును.
3) ఈ పనిని ఆపరేటర్ కార్పోరేషన్ నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి చేయవలెను.
4) ఈ పనిని పూర్తి చేయు విధానములో అవసరమును బట్టి థర్డ్ పార్టీ అగ్రిమెంటు చేసుకొనవచ్చును. కానీ ఈ ప్రాజెక్టు మీద ఎటువంటి ఋణములు తీసుకొనుట మరియు లావాదేవీలు జరుపుటకు ఎటువంటి హక్కు మరియు అధికారములు ఆపరేటర్‌కు ఉండవు.
5) ఈ ప్రాజెక్టు నిర్వహణ కొరకు అవసరమైన అన్ని అనుమతులు క్లియరెన్స్‌లు తెచ్చుకొనుట ఆపరేటర్ బాధ్యతయే అగును.
6) పడవ షికారు - కాలితో నడపబడు, మోటర్‌తో నడపబడు పడవలు ఏర్పాటు చేయుట మరియు ఆ ప్రాంతమును నీటి మొక్కలతో మరియు అలంకారపూరితమైన చేపలతో (అవసరమును బట్టి) ఏర్పాటు చేసి నిర్వహణ చేయవలెను.
7) సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించుటకు అవసరమగు 8.00 మీ. x 12.00 మీ. కొలతలు గల రంగ స్థలము (స్టేజి) ఏర్పాటు చేయవలెను.
8) కేటాయించిన స్థలము మొత్తము 3 షిఫ్ట్‌లలో శుభ్రము చేయుట, విరిగిన కట్టడములు, టైల్స్ మొదలైనవి ఆపరేటర్ స్వంత ఖర్చుతో పున:నిర్మించుట.
9) పురుషులకు 10 యూనిట్స్ మరియు స్త్రీలకు 10 యూనిట్స్ టాయిలెట్స్ నిర్మాణము మరియు రోజువారీ శుభ్రత నిర్వహణ ఆపరేటరు బాధ్యత.
10) ప్రతీ శని, ఆదివారముల యందు మరియు ముఖ్యమైన పండుగ దినములలో సాంస్కృతిక కార్యక్రమములు మరియు బాణాసంచా ప్రదర్శన ఏర్పాటు చేయుట.
11) ఆపరేటర్ ఈ క్రింద పేర్కొన్న బ్రాండ్‌లలో కనిష్టముగా 10 బ్రాండ్స్‌ను ఫుడ్ కోర్టు నందు ఏర్పాటు చేయవలెను.
    a) Subway
    b) KFC
    c) Pizzahut
    d) Dominos
    e) Ibaco
    f) Barbeque nation
    g) CCD
    h) Barista
    i) MC Donalds
    j) Chutneys
    k) Tabala
    l) Chicking

12) ఈ క్రింద పేర్కొన్న ఆకర్షణభరితమైన వాటిని కూడా ఆపరేటర్ ఏర్పాటు చేయవలెను.
   a) గోరింటాకు పెట్టుట
   b) గిఫ్ట్స్ అండ్ టాయ్స్
   c) పాప్ కార్న్ మరియు ఐస్ క్రీము విక్రయము
   d) టాటూ స్టాల్ మరియు ఇతర అవసరమైన స్టాల్స్ నిర్మాణము

13) పర్యాటకులు కూర్చొనడానికి రాతి లేక చెక్క బెంచీలు అవసరమైన (క్యాటరింగు) చోట ఏర్పాటు చేయవలెను.
14) సమూహము చేరిన చోట అలంకరణ దీపాలు / పోల్సు ఏర్పాటు చేయవలెను.
15) అవసరమైన చోట నీటి ఫౌంటెన్స్ ఏర్పాటు చేయవలెను.
16) పిల్లలు ఆడుకొను స్థలములను వేర్వేరుగా రుసుముతో కూడిన మరియు రుసుము లేకుండా ఏర్పాటు చేయవలెను.
17) కాలి నడక దారిని అందమైన పచ్చిక పూల మొక్కలతో అలంకరించుట.

EOI లో పేర్కొనబడిన తేదీల ప్రకారం, ఆఖరు తేది అయిన 11-12-2017న బిడ్స్ స్వీకరించి, వాటిని విశ్లేషణ చేయడం జరిగినది.

ఈ క్రింది పేర్కొన్న వారు EOI లో పాల్గొనినారు :

1) M/s. Glory Advertising Corporation, Vijayawada
2) M/s. Jaan Entertainment Pvt. Limited, Vijayawada

పైన పేర్కొన్న ఇద్దరిలో M/s. Jaan Entertainment Pvt. Limited, విజయవాడ వారు ముందు అర్హత నందు మరియు సాంకేతిక అర్హత అంశములలో అర్హత పొందియున్నారు. అందున వారి యొక్క price బిడ్‌ను ది.16-12-2017న తెరవడం జరిగినది. ఇందులో M/s. Jaan Entertainment Pvt. Limited, Vijayawada వారు వార్షిక concession రుసుము క్రింద రూ.24,00,000/-లు (అనగా ప్రతి సంవత్సరము, మూడు సంవత్సరముల కాలము) ను విజయవాడ నగరపాలక సంస్థకు చెల్లించుటకు అంగీకరించినారు. 3 సంవత్సరముల తర్వాత మిగిలిన కాలమునకు ప్రతి సంవత్సరము వార్షిక రుసుముపై 10% పెంచి చెల్లించబడును.

అందుపై కేవలము ఒక టెండరుదారుడు మాత్రమే ప్రైస్ బిడ్ తెరచుటకు అర్హత పొందిన కారణముగా ముందు పిలువబడిన EOI ను రద్దుచేసి మరలా EOI ను నోటీసు నెం.Rc.CE-139812/2017, ది.31-03-2018 ద్వారా పిలవడం జరిగినది. EOI లో పేర్కొనబడిన తేదీల ప్రకారం, ఆఖరు తేదీ అయిన ది.06-04-2018న బిడ్స్ స్వీకరించి, వాటిని విశ్లేషణ చేయడం జరిగినది.

ఈ క్రింద పేర్కొన్న వారు EOI లో పాల్గొనినారు:

1) M/s. Glory Advertising Corporation, Vijayawada
2) M/s. Jaan Entertainment Pvt. Limited, Vijayawada

కావున, పైన పేర్కొన్న ఇద్దరిలో M/s.Jaan Entertainment Pvt. Limited, విజయవాడ వారు ముందు అర్హత నందు మరియు సాంకేతిక అర్హత అంశములలో అర్హత పొందియున్నారు. అందున, వారి యొక్క ప్రైస్ బిడ్‌ను ది.07-04-2018న తెరవడం జరిగినది. ఇందులో M/s. Jaan Entertainment Pvt. Limited, విజయవాడ వారు వార్షిక concession రుసుము క్రింద రూ.24,50,001/- (అనగా ప్రతి సంవత్సరము, 3 సం.ల కాలము) ను విజయవాడ నగరపాలక సంస్థకు చెల్లించుటకు అంగీకరించినారు. 3 సం.ల తరువాత మిగిలిన కాలమునకు ప్రతి సం.ము వార్షిక రుసుముపై10% పెంచి చెల్లించబడును.

కావున, పైన పేర్కొన్న పనిని చేపట్టుటకు M/s. Jaan Entertainment Pvt. Limited, విజయవాడ వారికి LoA ఇచ్చుటకుగాను ఆమోదం కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.CE-139812/2017)

103/103 - విజయవాడ నగరము రాజధాని పరిసర ప్రాంతము ఉండుట వలన నగరము నందు నివాసితులు మరియు వ్యాపార కార్యక్రమములు పెరుగుచున్న కారణముగా పారిశుద్ధ్యపు పనులు పెరుగుచున్నవి. ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ నందు శానిటరీ సూపర్‌వైజర్ల పోస్టులు రెండింటికి (2) మాత్రమే అనుమతి ఉన్నవి, 2017 జనాభా లెక్కల ప్రకారం షుమారుగా 15.82 లక్షలు మంది జనాభా నమోదై ఉన్నారు.

G.O.Ms. No.218 MA & UD (G1) Department, dt.15-06-2011 ప్రకారముగా 10 లక్షలకు పైబడి ఉన్న జనాభా సంఖ్య నగరములో ఉన్న యెడల ఐదు (5) మంది శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు ఒక శానిటరీ సూపర్‌వైజర్‌ని నియమించవలసినదిగా పేర్కొనబడినది.

ప్రస్తుతము నగరము 59 ఎలక్షన్ డివిజన్లుగా విభజించబడి ఉన్నది. 32 శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టులు ప్రభుత్వము వారిచే మంజూరు చేయబడినవి. కావున, 32 శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు గాను ఆరుగురు (6) శానిటరీ సూపర్‌వైజర్లు ఉండవలయును, ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థలో ఇద్దరు (2) శానిటరీ సూపర్‌వైజర్ పోస్టులు మాత్రమే మంజూరు అయినందున, అదనముగా నాలుగు (4) శానిటరీ సూపర్‌వైజర్ పోస్టుల మంజూరుకు అవకాశము ఉన్నది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థలో అదనముగా నాలుగు శానిటరీ సూపర్‌వైజర్ పోస్టులను మంజూరు చేయవలసినదిగాను మరియు ప్రస్తుతము పని చేయుచున్న అర్హత కలిగిన శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు పదోన్నతి కల్పించవలసినదిగాను ప్రభుత్వం వారిని కోరుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F2-109400/2018)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ది.11-04-2018 బుధవారము ఉదయము గం.10.30 ని.లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

### సభ్యుల హాజరు

1. శ్రీ కోనేరు శ్రీధర్,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ గోగుల వెంకట రమణా రావు,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీమతి పిన్నమనేని శివరంజని.
4. శ్రీమతి దేవినేని అపర్ణ
5. శ్రీమతి దాసరి మల్లేశ్వరి
6. శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి
7. శ్రీమతి షేక్ సహేరా బాను
8. శ్రీమతి దోమకొండ జ్యోతి
9. శ్రీ జాస్తి సాంబశివరావు
10. శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్
11. శ్రీమతి వీరంకి కృష్ణ కుమారి
12. శ్రీ చెన్నుపాటి గాంధీ
13. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
14. శ్రీ కావటి దామోదర రావు
15. శ్రీ మద్దా శివ శంకర్
16. శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి
17. శ్రీమతి వీరమాచనేని లలిత
18. శ్రీమతి కోసూరు శైలజ
19. శ్రీ నెలిబండ్ల బాలస్వామి
20. శ్రీ పల్లెం రవికుమార్
21. శ్రీ గొరిపర్తి వెంకట నరసింహారావు
22. శ్రీ చందన సురేష్
23. శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు.
24. శ్రీ గుండారపు హరిబాబు
25. శ్రీ షేక్ హబీబుల్లా
26. శ్రీ యేదుపాటి రామయ్య
27. శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి
28. శ్రీమతి గుర్రం కనకదుర్గ
29. శ్రీమతి కొరికాని అనురాధ
30. శ్రీ వెణుతురుమిల్లి హరనాధ స్వామి
31. శ్రీమతి సుకాశి సరిత
32. శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ
33. శ్రీమతి షేక్ బీ జాన్‌బి
34. శ్రీమతి గాదె ఆదిలక్ష్మి
35. శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు
36. శ్రీ షేక్ ఆసిఫ్
37. శ్రీమతి పైడిమాల సుభాషిణి
38. శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు
39. శ్రీమతి కొండపల్లి అనసూయ
40. శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్
41. శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు
42. శ్రీ గండూరి మహేష్
43. శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల
44. శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి
45. శ్రీ బుల్లా విజయ కుమార్
46. శ్రీమతి కోటిబోయిన దుర్గా భవాని
47. శ్రీమతి ఎరుబోతు శ్రావణి
48. శ్రీమతి మహ్మద్ కరీమున్నీసా
49. శ్రీమతి పిరియా జగదాంబ
50. శ్రీమతి బుగత ఉమామహేశ్వరి
51. శ్రీ నందెపు జగదీష్
52. శ్రీమతి అవుతు శ్రీ శైలజ

కో- ఆప్టెడ్ సభ్యులు :

1. శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి
2. శ్రీ కోలపల్లి గణేష్

సభకు గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు అధ్యక్షత వహించినారు.

**సంతాప తీర్మానము :**

2000 నుండి 2005వ సం.ము వరకు 43వ డివిజన్ కార్పొరేటర్‌గాను, స్టాండింగ్ కమిటీ సభ్యురాలుగా పనిచేసి నగరాభివృద్ధికి కృషి చేసిన శ్రీమతి పిల్లుట్ల ఈశ్వరమ్మ గారు మద్రాసులో కుటుంబ ఫంక్షన్ నిమిత్తం వెళ్ళి ప్రమాదంలో మరణించినారు. వారి మృతికి విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ తరపున నివాళి అర్పిస్తూ వారి కుటుంబానికి సానుబూతి తెలియజేస్తున్నాము.

| | |
|---|---|
| 1/1 | ధృవీకరించడమైనది.<br>సభ ప్రారంభమునందే వై.యస్.ఆర్.పి. సభ్యులైన శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి, 18వ వార్డు మెంబర్; శ్రీ షేక్ ఆసిఫ్, 40వ వార్డు మెంబర్; శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబర్; శ్రీ మద్దా శివ శంకర్, 16వ వార్డు మెంబర్ గార్లు గొడవకు దిగినందున వారిని సభ నుండి సస్పెండ్ చేయటమైనది.<br>పైన పేర్కొన్న సభ్యుల సస్పెన్షన్‌కు నిరసనగా, శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబర్ మరియు వై.యస్.ఆర్.పి. ఫ్లోర్ లీడర్ మరియు వై.యస్.ఆర్.పి. సభ్యులు: శ్రీమతి షేక్ బీజాన్ బి, 38వ వార్డు మెంబర్; శ్రీమతి మహ్మద్ కరీమున్నీసా, 54వ వార్డు మెంబర్; శ్రీమతి బట్టిపాటి సంధ్యారాణి, 29వ వార్డు మెంబర్; శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ, 35వ వార్డు మెంబర్; శ్రీమతి అవుతు శ్రీ శైలజ, 59వ వార్డు మెంబర్; శ్రీ బుల్లా విజయకుమార్, 50వ వార్డు మెంబర్ మరియు శ్రీ కావటి దామోదర రావు, 15వ వార్డు మెంబర్ గార్లు సభ నుండి వాకౌట్ చేసినారు. |
| 2/2 | ప్రశ్నలు - జవాబులు. |
| 3/3 | ఆమోదించడమైనది. |
| 4/4 | ప్రతిపాదనలోని కేటాయింపుదారునికి రూ.100/-లు, కొనుగోలుదారునికి రూ.200/-ల రేటును ఆమోదించడమైనది. |
| 5/5 | పి.పి.పి. పద్దతిన కాకుండా బ్యాంకు లోన్లు ద్వారా చేపట్టుటకు తీర్మానించడమైనది. |
| 6/6 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 7/7 | ప్రతిపాదనను తిరస్కరించడమైనది. |
| 8/8 | ఆమోదిస్తూ మిగతా ఫండ్స్ రూ.15.95 కోట్లు స్వచ్ఛ భారత్ నిధుల నుండి గాని లేదా రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి గాని మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 9/9 | ప్రతిపాదన వాయిదా వేయడమైనది. |
| 10/10 | ఆమోదించడమైనది. |
| 11/11 | ఆమోదించడమైనది. |
| 12/12 మరియు 53/53 | సదరు స్థలములు గవర్నమెంటు వారి ధర ప్రకారము నిర్ణయించి, సదరు మొత్తమును నగరపాలక సంస్థ కరెంటు పోల్స్ షిఫ్టింగ్‌నకు ట్రాన్స్‌కో వారికి చెల్లించవలసిన మొత్తమునకు అడ్జస్టుమెంట్ చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 13/13 | ఆఫీసు వారి సూచనను తిరస్కరించుచూ కార్పోరేషన్ వారు వారి స్వంతముగా బ్యాంకు లోనుతో నిర్మాణము చేయుటకు తీర్మానించడమైనది. |
| 14/14 | ఆమోదించడమైనది. |
| 15/15 | ఆమోదించడమైనది. |
| 16/16 | ఆమోదించడమైనది. |
| 17/17 | ఆమోదించడమైనది. |
| 18/18 | సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |

| | |
|---|---|
| 19/19 | గతములో యిచ్చిన విధముగానే గర్భిణీ, బాలింత స్త్రీలకు యిచ్చు రేషన్ మొదలగునవి వారి యింటి వద్దకే సప్లయ్‌చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 20/20 | ఆమోదించడమైనది. |
| 21/21 | రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నదని తెలియజేయడమైనది. |
| 22/22 | సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 23/23 | ఆమోదించడమైనది. |
| 24/24 మరియు 31/31 | ఆమోదించడమైనది. |
| 25/25 | సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 26/26 | సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 27/27 | ప్రతిపాదన అమలులో ఉన్నందున తీర్మానము అవసరము లేదని తెలియచేయడమైనది. |
| 28/28 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 29/29 | ప్రతిపాదిత సూచన సక్రమముగా లేనందున తిరస్కరించడమైనది. |
| 30/30 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 32/32 మరియు 34/34 | ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆమోదించడమైనది. |
| 33/33 మరియు 89/89 | సదరు స్థలములు గవర్నమెంటు వారి ధర ప్రకారము నిర్ణయించి, సదరు మొత్తమును, నగరపాలక సంస్థ కరెంటు పోల్స్ షిఫ్టింగ్‌నకు ట్రాన్స్‌కో వారికి చెల్లించవలసిన మొత్తమునకు అడ్జస్టుమెంట్ చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 35/35 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 36/36 | ఆమోదించడమైనది. |
| 37/37 | అధికారులను తగిన చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతూ ఆమోదించడమైనది. |
| 38/38 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 39/39 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 40/40 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. |
| 41/41 | సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 42/42 | సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 43/43 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 44/44 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 45/45 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |

| | |
|---|---|
| 46/46 & 47/47 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. |
| 48/48 | రాష్ట్ర ప్రభుత్వాన్ని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 49/49 | సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 50/50 | ప్రతిపాదన అమలులో వున్నందున తీర్మానము అవసరము లేదని తెలియచేయడమైనది. |
| 51/51 | పాత పన్నుల విధానాన్నే అమలు చేస్తూ ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 52/52 | ఆమోదించడమైనది. |
| 54/54 | సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 55/55 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 56/56 | ఆమోదించడమైనది. |
| 57/57 | ఆమోదించడమైనది. |
| 58/58 | సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 59/59 | ఆమోదించడమైనది. |
| 60/60 | ఆమోదించడమైనది. |
| 61/61 | ఆమోదించడమైనది. |
| 62/62 | ఆమోదించడమైనది. |
| 63/63 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 64/64 | సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 65/65 | సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 66/66 | ప్రతిపాదన అమలులో వున్నందున తీర్మానము అవసరము లేదని తెలియచేయడమైనది. |
| 67/67 | రాష్ట్ర ప్రభుత్వము ఈ ప్రతిపాదన చేపట్టియున్నందున తీర్మానము అవసరములేదని తెలియచేయడమైనది. |
| 68/68 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 69/69 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 70/70 | ఆమోదించడమైనది. |
| 71/71 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 72/72 | ఆమోదించడమైనది. |
| 73/73 | ఆమోదించడమైనది. |
| 74/74 | ఆమోదించడమైనది. |
| 75/75 | ఆమోదించడమైనది. |
| 76/76 | ఆమోదించడమైనది. |
| 77/77 | ఆమోదించడమైనది. |
| 78/78 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 79/79 | సదరు అంశము రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నదని తెలియచేయడమైనది. |
| 80/80 | ఆమోదించడమైనది. |
| 81/81 | ఆఫీసు రిమార్క్యులు కోరడమైనది. |
| 82/82 | ఆఫీసు రిమార్క్యులు కోరడమైనది. |
| 83/83 | పాల ఫ్యాక్టరీ ఏరియాలో గల స్థలము గవర్నమెంటు వారి ధర ప్రకారము నిర్ణయించి, సదరు మొత్తమును, నగరపాలక సంస్థ కరెంటు పోల్స్ షిఫ్టింగ్‌నకు ట్రాన్స్‌కో వారికి చెల్లించవలసిన మొత్తమునకు అడ్జస్టుమెంటు చేయవలసినదిగా తీర్మానించుతూ ఆమోదించడమైనది. |
| 84/84 & 101/101 | సదరు స్థలము గవర్నమెంటు వారి ధర ప్రకారము నిర్ణయించి, సదరు మొత్తమును, నగరపాలక సంస్థ కరెంటు పోల్స్ షిఫ్టింగ్‌నకు ట్రాన్స్‌కో వారికి చెల్లించవలసిన మొత్తమునకు అడ్జస్ట్‌మెంటు చేయవలసినదిగాను మరియు భవానీపురం లారీ స్టాండులో కాకుండా దగ్గరలో వున్న రెవిన్యూ వార్డు నెంబరు: 12, బ్లాకు నెంబరు: 1, ఎన్.టి.యస్. నెంబరు: 2లో గల స్థలమును కేటాయిస్తూ తీర్మానించుతూ ఆమోదించడమైనది. |
| 85/85 | ఆమోదించడమైనది. |
| 86/86 | ఆమోదించడమైనది.<br>పై అంశము నందు శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది విధముగా తమ డిసెంట్ నోట్‌ను యిచ్చినారు:<br>"JnNURM పథకం క్రింద చేపట్టిన జక్కంపూడిలోని 20 MLD సామర్థ్యం గల STP మరియు ఆటోనగర్‌లోని 10 MLD సామర్థ్యం గల STP ల నిర్మాణాలను పూర్తి చేయుటకు అవసరమైన రూ.8.35 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటుగా మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి నిధులు రాబట్టాలని కోరుతూ" తన డిసెంట్ నోట్ నందు తెల్పినారు.<br>రికార్డు చేయటమైనది. |
| 87/87 | ఆమోదించడమైనది. |
| 88/88 | ఆమోదించడమైనది. |
| 89/89 | ఆమోదించడమైనది. |
| 90/90 | ఆమోదించడమైనది. |
| 91/91 | ఆమోదించడమైనది. |
| 92/92 | ఆమోదించడమైనది. |
| 93/93 | ఆమోదించడమైనది. |
| 94/94 | ఆమోదించడమైనది. |
| 95/95 | సదరు స్థలము కార్పొరేషన్ పరిధిలో లేదని, సి.ఆర్.డి.ఏ. పరిధిలో ఉన్నదని తెలియజేయడమైనది. |
| 96/96 | ఆమోదించడమైనది. |
| 97/97 | ఆమోదించడమైనది. |
| 98/98 | ఆమోదించడమైనది. |
| 99/99 | గౌరవ ముఖ్యమంత్రివర్యులు, హామీ నిధుల నుండి నిర్మాణము చేయవలసినదిగా తీర్మానించడమైనది. |

| | |
|---|---|
| 100/100 | ఆమోదిస్తూ, సీనియారిటీ ప్రకారము తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 102/102 | ఆమోదించడమైనది. |
| 103/103 | ఆమోదించడమైనది. |

**గౌరవ మేయర్ గారి ప్రకటనతో సాయంత్రం గం.5.25 ని.లకు సమావేశము ముగిసినది.**

సం./- కోనేరు శ్రీధర్,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.